

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 213 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 22 నవంబర్ 2024 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

## 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఎత్తివేత

- 20.4 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తి
- 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఏరివేత: కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ
- ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా దేశంలో మొత్తంగా 80.60 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం
- దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌక ధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి

# అన్నింటిలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

- మాజీ మంత్రి హరీష్‌రావు ఘాటు విమర్శలు
- ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలులో పూర్తిగా విఫలమైంది
- దళిత గిరిజన అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతోంది

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్‌రావు ఘాటు విమర్శలు చేశారు. గురువారం అందోల్ మండలం మాసాన్ పల్లీ గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహొూత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రేవంత్ రెడ్డి రైతులకు తొమ్మిది హామీలను అమలు చేస్తామని ప్రకటించారని.. ఇందులో ఏ ఒక్క హామీనైనా నెర వేర్చగలిగారా అంటూ విమర్శలు గుప్పించారు. ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైం దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద కొనుగోలులో పూర్తిగా విఫలమైందని వ్యాఖ్యలు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించడంలో, పెట్టుబడి సాయం - మిగతా3లో



## మూసీ వరం కావాలి...

# శాపం కాదు

- మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం..
- సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- “నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది
- మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం
- ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం
- బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం..
- పర్మిషన్ ఉన్న ఇండ్లకు నష్టపరిహారం చెల్లిస్తాం



హైదరాబాద్

హైదరాబాద్ కు మూసీ వరం కావాలి కానీ శాపం కావద్దొని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీ పునరుజ్జీవంపై ఎక్స్ పోస్టులో సీఎం ఎమోషనల్ అయ్యారు. నదుల వెంట నాగరికత వర్ధిల్లాలని, వాటిని కనుమరుగయ్యేలా చేస్తే మనిషి మనుగడే ప్రశ్నార్థకం అవుతుందని హెచ్చరించారు. ప్రజారోగ్యం, పటిష్ఠ ఆర్థిక పర్యావరణ కోణాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చెందాల్సిన హైదరాబాద్ కు మూసీ ఒక వరం కావాలని అభిప్రాయపడ్డారు. కానీ శాపంలా మారకూడదని చెప్పారు. మూసీని ప్రక్షాళన చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. ఇది ఈ తరానికే కాదు, భావి తరాలకు సైతం మేలు చేసే నిర్ణయం అని పేర్కొన్నారు. - మిగతా3లో



## అదానీ, మోదీ

## ఇద్దరూ ఒక్కటే

- అదానీని అరెస్ట్ చేయాల్సిందే
- 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి
- అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి
- అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు.
- భారత, అమెరికా చట్టాలను గౌతం అదానీ ఉల్లంఘించారు
- ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



## బీఆర్ఎస్ మహాధర్నాకు

# హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి
- వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది
- బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది
- ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం



# ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంది

- వారు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారు.. భట్టి విక్రమార్క వార్నింగ్
- ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుంది
- ముఖాముఖీ కార్యక్రమానికి రావడం జరిగింది
- కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసింది
- విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

హైదరాబాద్

కుల గణనపై తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. కుల గణన అడ్డుకోవాలని కొందరు ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కొందరు దోపిడీ దారులు కులగణనపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎందరు కుట్ర చేసినా కుల గణనను విజయవంతం చేస్తామని అన్నారు. ఇవాళ(గురువారం) గాంధీభవన్‌లో మీడియా సమావేశం - మిగతా3లో

## తొలిసారిగా కాగ్ పదవిలో తెలుగు వ్యక్తి

నూతన కాగ్‌గా కొండ్రు సంజయ్ మూర్తి

నేడు రాష్ట్రపతి ముర్ము సమక్షంలో పదవీ స్వీకారం

అమలాపురం మాజీ ఎంపీ కేవీస్సార్ మూర్తి తనయుడే సంజయ్ మూర్తి

ఇప్పటిదాకా గిరీశ్ చంద్ర ముర్ము కాగ్ గా బాధ్యతలు నిర్వర్తించారు.





## మోదీకి

## అరుదైన గౌరవం

- అత్యున్నత పురస్కారాలతో సత్కరించిన డొమెనికా, గయానా
- కొవిడ్ సమయంలో తమ దేశానికి మోదీ అందించిన సహాయ సహకారాలకు గానూ ఈ అవార్డును అందించారు.

## డిసెంబర్ 9వ తేదీ నుంచి

# అసెంబ్లీ సమావేశాలు

- సమావేశాల్లో దాని మీదే ఫోకస్
- రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది
- అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది.
- డిసెంబర్ 7వ తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది



హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై స్పష్టత వచ్చింది. డిసెంబర్ 9వ తేదీ నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం నుంచి క్లారిటీ వచ్చింది. సమావేశాల్లో పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కారు ప్లాన్ చేస్తోంది. ఆర్ఓఆర్ చట్టాన్ని ఆమోదించాలని చూస్తోంది. రైతు, కులగణన సర్వేపై కూడా సమావేశాల్లో చర్చించే అవకాశం కనిపిస్తోంది. అసెంబ్లీ సమావేశాలతో పాటు మంత్రివర్గ విస్తరణ మీద కూడా ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. సర్పంచ్ ఎన్నికలు అప్పుడే.. డిసెంబర్ 7వ - మిగతా3లో

# అదానీ, మోదీ ఇద్దరూ ఒక్కటే

**హైదరాబాద్:** గౌతమ్ అదానీని అరెస్ట్ చేయాల్సిందేనని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలో ముఖ్యమైన ప్రాజెక్టులు అదానీకే ఏ విధంగా దక్కుతాయని ఆయన ప్రశ్నించారు. 'సెకీ ఒప్పందాల్లో జరిగిన అవినీతిని బయట పెట్టాలి. అదానీని అరెస్ట్ చేసి విచారిస్తే సెకీ అక్రమాలు వెలుగులోకి వస్తాయి. అదానీని అరెస్ట్ చేసే ధైర్యం ప్రధాని మోదీకి ఉందా..? అదానీ అరెస్ట్ అయితే ప్రధాని మోదీ అక్రమాలు బయటపడతాయి. అందుకే అదానీని మోదీ అరెస్ట్ చేయరు. అదానీ, మోదీ ఇద్దరూ ఒక్కటే. అదానీ విద్యుత్ ఒప్పందాల్లో అవినీతిపై అమెరికా కోర్టులో కేసులు కూడా పెట్టారు. దేశంలో మాత్రం ఏ కేసు లేవు అని' రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు.



ప్రతిపక్ష నేతగా ఈ అంశాన్ని.. లోక్‌సభలో లేవనెత్తుతానని రాహుల్ చెప్పారు. అదానీ నేరాలపై జేపీసీ విచారణ జరిపించాలన్న డిమాండ్ కొనసాగుతుందన్నారు. భారత సర్కారు గౌతం అదానీకి రక్షణగా నిలుస్తోందని, ఆయన్ను అరెస్టు చేయడం కానీ విచారణ చేయడం కానీ జరగదని గ్యారెంటీ ఇస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. గౌతం అదానీ ఎందుకు ఈ దేశంలో స్వేచ్ఛగా విహరిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రెండు వేల కోట్ల స్కామ్‌తో పాటు ఇతర కుంభకోణాల్లో ఆయన పాత్ర ఉన్నట్లు తెలిసినా ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని రాహుల్ గాంధీ అడిగారు. దేశంలోని ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తున్నారని, కానీ అదానీ మాత్రం పరారీ అవుతున్నట్లు ఆరోపించారు. ఈ అంశాన్ని ఎన్నాళ్ల నుంచో ప్రశ్నిస్తున్నామని, కానీ గౌతం అదానీని ప్రధాని మోదీ రక్షిస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. ఈ స్కామ్‌లో ప్రధాని మోదీ పాత్ర ఉన్నట్లు కూడా ఆరోపించారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం అధికారులకు ముడుపులు ఇచ్చేందుకు గౌతం అదానీ ప్రయత్నించినట్లు నేరాభియోగం నమోదైంది. ఆ కేసులో అమెరికా కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది.

అండగా మోదీ

'గౌతమ్ అదానీ వెనక ప్రధాని మోదీ ఉన్నారు. అదానీని మోదీ కాపాడుతున్నారు. చిన్న చిన్న దొంగతనాలు చేసే వారిపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతారు. అదానీపై కేసులు పెట్టరు. అదానీ విద్యుత్ అవినీతిపై పార్లమెంటు సమావేశాల్లో లేవనెత్తుతాం. అదానీని అరెస్ట్ చేయరు. ప్రధాని మోదీ ఆయనకు రక్షణ కవచంగా నిలబడ్డారు అని' రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## తొలిసారిగా కాగ్ పదవిలో తెలుగు వ్యక్తి



భారత ప్రభుత్వ వ్యవస్థల్లో కాగ్ (కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్) అత్యంత కీలకమైనది. ప్రభుత్వాల ఆదాయ, వ్యయాలు, గణాంకాలపై కాగ్ పర్యవేక్షణ ఉంటుంది. ఈ నేపథ్యంలో, భారత నూతన కాగ్ గా కొండ్రు సంజయ్ మూర్తి నియమితులయ్యారు. ఇవాళ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సమక్షంలో కాగ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటిదాకా గిరీశ్ చంద్ర ముర్ము కాగ్ గా బాధ్యతలు నిర్వర్తించారు. కాగా, సంజయ్ మూర్తి కాగ్ గా నియమితుడు కాకముందు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శిగా వ్యవహరించారు. సంజయ్ మూర్తి ఏపీలోని కోనసీమ జిల్లాకి చెందిన వ్యక్తి. ఈ విశిష్ట పదవి చేపట్టిన తొలి తెలుగు ఐఏఎస్ అధికారిగా ఘనత అందుకున్నారు. సంజయ్ మూర్తి... అమలాపురం మాజీ ఎంపీ కేఎస్సార్ మూర్తి తనయుడు. కేఎస్సార్ మూర్తి 1996లో కాంగ్రెస్ తరపున లోక్ సభ ఎన్నికల్లో గెలిచారు. సంజయ్ మూర్తి తండ్రి కేఎస్సార్ మూర్తి కూడా రాజకీయాల్లోకి రాకముందు ఐఏఎస్ అధికారిగా సేవలు అందించారు. కేంద్ర ప్రభుత్వంలో కార్యదర్శి హోదాలో బాధ్యతలు నిర్వహించారు ఇక, సంజయ్ మూర్తి విషయానికొస్తే... 1964 డిసెంబరు 24న జన్మించారు. మెకానికల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రులయ్యారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. సంజయ్ మూర్తి హిమాచల్ ప్రదేశ్ క్యాడర్ 1989 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం తీసుకురావడంలో ఉన్నత విద్యా శాఖ కార్యదర్శిగా కీలకపాత్ర పోషించారు. వాస్తవానికి సంజయ్ మూర్తి ఐఏఎస్ గా వచ్చే నెలలో రిటైర్ అవ్వాల్సి ఉంది. అయితే, ఆయన అందించిన విశిష్ట సేవలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం కాగ్ గా కీలక పదవిలో నియమించింది.

# 14,082 బీపీఎల్ కార్డుల రద్దు

**బళ్లారిలో 12,950, విజయనగర జిల్లాలో 1,132**

**దాదాపు మూడు వేల కార్డులు ఏపీఎల్‌గా మార్పు**

**బళ్లారి(బెంగళూరు):** బీపీఎల్(బిలో పావర్టీ లైన్) రేషన్ కార్డుల ఏరివేతలో భాగంగా బళ్లారి, విజయనగర జిల్లాల్లో అనర్హులుగా గుర్తించి 14,082 మంది కార్డులు రద్దు చేశారు. బళ్లారి జిల్లాలో మొత్తం 12,950 మంది అనర్హులు బీపీఎల్ కార్డులు పొందినట్లు గుర్తించి, రద్దు చేసినట్లు ఆహార పౌరసరఫరా అధికారులు తెలిపారు. ఇందులో ఆదాయ పన్ను చెల్లించే కుటుంబాలు 1,772 ఉన్నాయని, వారి కార్డులను ఏపీఎల్‌గా మార్పు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'కుటుంబ' సాఫ్ట్‌వేర్ ఆధారంగా ఆదాయ పన్ను చెల్లింపు దారులు, ప్రభుత్వ ఉద్యోగులు, సంవత్సరాదాయం రూ. 1.2లక్షలకు పైబడిన వారిని అనర్హులుగా గుర్తించి, కార్డులు రద్దు చేసినట్లు తెలిపారు.



బళ్లారి జిల్లాలో తాలూకా వారిగా పరిశీలిస్తే, బళ్లారి తాలూకా 5,431 మంది అనర్హులు వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో 21 కార్డులు రద్దు చేయగా, మిగతా వాటి రద్దు ప్రక్రియ కొనసాగుతోంది. బళ్లారి గ్రామీణ ప్రాంతాల్లో 22 కార్డులు, కంప్లి 1,242 కార్డులు గుర్తించగా, వాటిలో ఇప్పటి వరకు 83 కార్డులు రద్దయ్యాయి. కురుగోడులో 348 కార్డులు, సండూరులో 2,775, సిరుగుప్ప 1,454 అనర్హుల వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు తేలిందన్నారు. జిల్లాలో 71మంది ప్రభుత్వ ఉద్యోగులు బీపీఎల్ కార్డులు పొందగా, ప్రస్తుతం వాటిని ఏపీఎల్ కార్డుగా మార్పు చేసినట్లు తెలిపారు. బళ్లారి తాలూకాలో 30, బళ్లారి రూరల్ 6, కురుగోడు 3, సండూరు 14, సిరుగుప్పలో 13మంది ప్రభుత్వ ఉద్యోగుల వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు ఆహార పౌరసరఫరా శాఖ గణాంకాలు చెబుతున్నాయి. 2012-2024 మధ్య కాలంలో 2,813మంది అనర్హుల వద్ద బీపీఎల్ కార్డులు ఉన్నట్లు గురించి వారి నుంచి జరిమానా వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మృతి చెందిన వారిపేరుపై 3,576 కార్డులు ఉన్నట్లు గుర్తించి, రద్దు చేసినట్లు తెలిపారు. ఒక్క బళ్లారి నగరంలోనే 1,556 ఇలాంటి కార్డులను గుర్తించారు. కంప్లిలో 341, కురుగోడు 282,సండూరు 89, సిరుగుప్పలో 808 మృతిచెందిన వారిపై ఉన్న కార్డులు రద్దు చేశారు.

**ఆరు నెలలు రేషన్ పొందని కార్డులు సస్పెన్షన్**

జిల్లాలో బీపీఎల్ కార్డులు ఉన్న వారు వరుసగా ఆరు నెలల పాటు చౌకధరల ధాన్యం డిపోల నుంచి సరుకులు తీసుకోకపోతే వారి కార్డులు సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాంటివి ఇప్పటి వరకు 7488 కార్డులను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. రేషన్ పొందక పోవడానికి సరైన కారణాలు చూపి ఆధారాలు అందజేస్తే సస్పెన్షన్ తొలగిస్తామని చెప్పారు.

**విజయనగర జిల్లాలో 1132 బీపీఎల్ కార్డుల రద్దు**

విజయనగర జిల్లాలో 1132 అనర్హుల కార్డులను రద్దు చేసినట్లు ఆహార పౌరసరఫరా అధికారులు పేర్కొన్నారు. ఆరు నెలలుగా రేషన్ పొందని 9,326 కార్డులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. వీరితో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న 101 మంది, ఆదాయ పన్ను చెల్లించే 1,031 మంది బీపీఎల్ కార్డులను ఏపీఎల్‌గా మార్చినట్లు తెలిపారు. సుమారు మూడు నెలల పాటు జిల్లాలో కార్డుల ఏరివేత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మోదీకి అరుదైన గౌరవం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి మరో అరుదైన గౌరవం దక్కింది. గయానా, డొమెనికా దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో ప్రధానిని సత్కరించాయి. ప్రస్తుతం గయానా పర్యటనలో ఉన్న మోదీ ఈ రెండు పురస్కారాలను అందుకున్నారు. ముందుగా డొమెనికా అధ్యక్షురాలు సిల్వానీ బర్టన్ తమ దేశ అత్యున్నత జాతీయ అవార్డు 'డొమెనికా అవార్డ్ ఆఫ్ ఆనర్'తో మోదీని సత్కరించారు. కొవిడ్ సమయంలో తమ దేశానికి మోదీ అందించిన సహాయ సహకారాలకు గానూ ఈ అవార్డును అందించారు. అదేవిధంగా గయానా కూడా తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఆ దేశాధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ మోదీకి అందించారు. ఈ సందర్భంగా రెండు దేశాలకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డును కోట్లాది మంది భారతీయులకు అంకితం ఇస్తున్నట్లు మోదీ ఎక్స్‌లో పోస్టు చేశారు.

## పాక్‌లో ప్రయాణికుల వాహనాలపై ఉగ్రవాదుల కాల్పులు

పాకిస్థాన్‌లో ప్రయాణికుల వాహనాలపై ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 50 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో గురువారం ఈ ఘటన జరిగింది. బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నారు. కుర్రం జిల్లాలో కొన్ని కారణాల వల్ల ఓ కీలక రహదారిని కొన్ని వారాలపాటు మూసివేయగా, దానిని ఇటీవల తెరిచారు. ఈ మార్గంలోనే పరాచినార్ నుంచి పెషావర్‌కు ప్రయాణికులతో వెళు_న్న వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో బాధితుల సంఖ్య మరింత పెరగవచ్చని ప్రావిన్స్ చీఫ్ సెక్రటరీ నదీమ్ అస్లాం చౌద్రీ తెలిపారు.

## 10, 12వ తరగతి బోర్డు పరీక్షల తేదీలు విడుదల

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10, 12వ తరగతులకు సంబంధించి 2025 సంవత్సరానికి పరీక్ష తేదీలను ప్రకటించింది. ఇంతకుముందు %జదీూజు% బోర్డు చెప్పినట్లుగా విడుదల చేసిన తేదీషీట్ ప్రకారం %జదీూజు% బోర్డు 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న ప్రారంభమవుతాయి. మొదటి పేపర్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌గా ఉంటుంది. ఇది కాకుండా 10వ తరగతి బోర్డు పరీక్షలు ఫిబ్రవరి 15, 2025న ఇంగ్లీష్ పేపర్‌తో మొదలవుతాయి. గత కొన్నేళ్ల సంప్రదాయానికి స్వస్తి చెప్పి ఈసారి ప్రధాన సబ్జెక్టులకు ముందుగా పరీక్షలు నిర్వహించాలని సీబీఎస్‌ఈ నిర్ణయించింది. 10వ తరగతి పరీక్షలు మార్చి 18 వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి.

# అత్యంత కాలుష్య నగరాల్లో ఢిల్లీ ఫస్ట్..

### ఐజ్వాల్ లాస్ట్.. హైదరాబాద్‌లో ఏక్యూఐ లెవల్స్ ఎంతంటే..?

దేశరాజధాని ఢిల్లీ సహా ఉత్తర భారతదేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి కాలుష్యం తీవ్రంగా ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ, యూపీ, నోయిడా, లక్నో సహా పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ క్షీణించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 400కుపైనే నమోదవుతోంది. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో గురువారం వాయు నాణ్యత సూచీ 400 దాటడంతో గ్యాస్ ఛాంబర్‌గా మారింది. ఫలితంగా జనం ఊపిరిపీల్చుకునేందుకు తిప్పలు పడుతున్నారు. ఢిల్లీతోపాటు ఐదు ప్రధాన నగరాల్లో ఇవాళ (గురువారం) గాలి నాణ్యత పేలవమైన స్థాయిలో నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. అత్యంత కాలుష్య నగరాల జాబితాలో (%వీశీర్ ్రాశీశ్రీశ్రీబ్‌వస జఖ్ఎ%) ఢిల్లీ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 379తో తొలి స్థానంలో నిలిచింది. రాజధానిలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కూడా దాటాయి. ఇక ఢిల్లీ తర్వాత జైపూర్, ఛండీగఢ్ నగరాల్లో గాలి నాణ్యత పూర్ కేటగిరీలో నమోదైంది. ఇక్కడ వరుసగా ఏక్యూఐ లెవల్స్ 235, 233గా నమోదయ్యాయి. ఐజ్వాల్, గువాహటిలో అత్యల్ప కాలుష్య స్థాయిలు ఉన్నాయి. ఇక్కడ ఏక్యూఐ రీడింగ్‌లు వరుసగా 32, 42గా నమోదయ్యాయి. ఇక్కడి ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీలుస్తూ.. ఆరోగ్యకరంగా జీవిస్తున్నారు.

**దేశంలోని పలు ప్రధాన నగరాల్లో గాలి నాణ్యత సూచీ ఇలా ఉంది..**

ఢిల్లీలో ఏక్యూఐ లెవల్స్ 379తో చాలా పేలవమైన కేటగిరీలో నమోదైంది. ఆ తర్వాత జైపూర్‌లో 235, ఛండీగఢ్‌లో 233, చెన్నైలో 223, భోపాల్‌లో 208, పాట్నా 205తో పూర్ కేటగిరీలో ఉన్నాయి. కోల్‌కతాలో 189, లక్నోలో 187, అహ్మదాబాద్‌లో 164, ముంబైలో 154, భువనేశ్వర్‌లో 150, హైదరాబాద్‌లో 122, రాయ్‌పూర్‌లో 116, బెంగళూరులో 104గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి. ఇది మితమైన గాలి నాణ్యతను సూచిస్తుంది. తిరువనంతపురంలో గాలి నాణ్యత 57తో సంతృప్తికరంగా ఉంది. ఆ తర్వాత ఐజ్వాల్‌లో గాలి



నాణ్యత సూచీ 32, గువాహటిలో 42 వద్ద నమోదైంది. దీన్ని మంచి కేటగిరీ కింద భావిస్తారు. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమస్యలకు గురికావాల్సి వస్తోంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం.. గురువారం ఉదయం 8 గంటలకు ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో ఏక్యూఐ 405గా రికార్డయ్యింది. ముండ్కాలో 413, బవానాలో 418, అశోక్ విహార్‌లో 414, ఐటీవోలో 355, జహంగీర్‌పురి 435, రోహిణి 407 రికార్డయ్యింది. నజాఫ్‌గఢ్ 366, ఆర్‌కేపురం 387, పంజాబీ బాగ్ 407, సోనియా విహార్ 394, ద్వారకా సెక్టార్-8 వద్ద 401 నమోదైంది.

## రంగుమారుతున్న 'తుంగభద్ర' జలం



**కంప్లి(బెంగళూరు):** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల జీవనాడి అయిన తుంగభద్ర జలాశయంలో నీరు రోజురోజుకు రంగుమారుతోంది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్?లో అల్పపీడనం వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ఈ కలుషిత నీటి వల్ల రబీ పంటలో కూడా దెబ్బతింటాయేమోనని ఆందోళన చెందుతున్నారు. కొప్పాళ, విజయనగర, బళ్లారి, రాయచూరు జిల్లాలకు కూడా ఈ జలాశయం నుంచి తాగునీరు అందుతుంది. కలుషిత నీటి వల్ల ఎక్కడ అనారోగ్యానికి గురవుతామోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రైతు సంఘ నాయకులు సింధిగేరి గోవిందప్ప మాట్లాడుతూ జలాశయానికి పైభాగంలో ఉండే హరప్పనహళ్లి, హగరి బొమ్మనళ్లి, తదితర ప్రాంతాల్లోని కర్మాగారాలు వ్యర్థ పదార్థాలను జలాశయంలోకి వదులుతుండటం వల్ల నీరు కలుషితమై పచ్చరంగులోకి మారుతున్నాయన్నారు. దీని వల్ల ఇటు రైతులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. అలాగే వేసవి సమయంలో కర్ణాటక, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రజలు తాగునీటికి ఇబ్బందిపడే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి జలాశయంలో నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు. లేకపోతే జలాశయం ఎదుటనే నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## 5.8 కోట్ల నకిలీ రేషన్ కార్డుల ఎత్తివేత



దేశంలో 5.80 కోట్ల నకిలీ రేషన్ కార్డులను తొలగించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇప్పటివరకు 20.40 కోట్ల రేషన్ కార్డుల డిజిటలీకరణ పూర్తి అయినట్లు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా దేశంలో మొత్తంగా 80.60 కోట్ల మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందుతున్నారని తెలిపింది. ఆధార్ ధ్రువీకరణ, ఈ-కేవైసీ వెరిఫికేషన్‌ల ద్వారా దేశవ్యాప్తంగా 5.80 కోట్ల నకిలీ రేషన్ కార్డులను తొలగించినట్లు వివరించింది. దేశవ్యాప్తంగా 5.33 లక్షల చౌక ధరల దుకాణాలకు ఈపోస్ పరికరాలు అందుబాటులో ఉన్నాయని కేంద్రం తెలిపింది. వీటి సాయంతో 99.8 శాతం కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేయగా, 98.7 శాతం లబ్ధిదారులకు బయోమెట్రిక్ ధ్రువీకరణ పూర్తైనట్లు వెల్లడించింది. ఈ-కేవైసీ ప్రక్రియతో ఇప్పటి వరకు 64 శాతం లబ్ధిదారుల వెరిఫికేషన్ పూర్తయ్యిందని కేంద్రం తెలిపింది. డిజిటైజేషన్ కారణంగా పీడీఎస్?లో భారీ స్థాయిలో మార్పులు వచ్చినట్లు, తద్వారా ఆహార భద్రతలో ప్రపంచానికే కొత్త బెంచ్ మార్కును నెలకొల్పినట్లు అయ్యిందని కేంద్రం తెలిపింది. ఇదిలా ఉండగా, ఆహార పదార్థాల సరఫరా విషయంలోనూ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పకడ్బందీగా వ్యవహరిస్తోందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఈ క్రమంలో సరకు రవాణాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు వీలుగా ఓ వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ సిస్టమ్‌నూ రైల్వేలతో అనుసంధానం చేశామంటూ తెలిపింది. ఇక వన్ నేషన్ - వన్ రేషన్ కార్డు పథకం వల్ల లబ్ధిదారులు దేశంలో ఎక్కడైనా సరకులు తీసుకునే అవకాశం ఏర్పడిందని పేర్కొంది.

# బీహార్‌లో పట్టాలు తప్పిన దర్భంగా ఎక్స్‌ప్రెస్.. తప్పిన ప్రమాదం

బీహార్‌లోని బెట్టియాలో ఓ రైలు పట్టాలు తప్పింది ఆనంద్ విహార్ నుంచి దర్భంగా వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు బగాహ పోలీస్ జిల్లా హరినగర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పింది. రైలులోని రెండు బోగీలు, ఇంజిన్ ఒక్కసారిగా పట్టాలు తప్పాయి. అయితే, ఈ ఘటనలో ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. బుధవారం రాత్రి 12:30 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు తెలిసింది. గుర్తు తెలియని వ్యక్తులు వాక్యూమ్ బ్రేక్ వేయడం వల్లే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలపై ప్రభావం చూపింది. గోరఖ్‌పూర్ కాంట్ %-% నర్కతీయగంజ్ ప్యాసింజర్ రైలు ఏకంగా ఐదు గంటలు ఆలస్యమైంది. నార్కటియగంజ్ %-% గోరఖ్‌పూర్ సుమారు 10 గంటలు ఆలస్యంగా నడుస్తోంది.



# మూసీ వరం కావాలి... శాపం కాదు

-మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయానికి అండగా నిలిచే వ్యక్తికి, వ్యవస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన నేపథ్యంలో ఆ ప్రాంతంలో నివసించే వారిని ఖాళీ చేయాలని కోరుతున్న సంగతి తెలిసిందే. ఖాళీ చేసిన వారిని డబుల్ బెడ్రూ ఇండ్లకు తరలిస్తూ వారికి నివాసం కల్పిస్తోంది. అంతే కాకుండా పర్మిషన్ ఉన్న ఇండ్లకు నష్టపరిహారం చెల్లిస్తామని ప్రకటించింది. ఈ క్రమంలో కొంతమంది మాత్రం మూసీ ప్రాంతం నుండి వెళ్లేందుకు ఇష్టపడటం లేదు. దీంతో ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయి. కూల్చివేతలు సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ అనేకసార్లు మూసీ ప్రక్షాళన ఎందుకు చేస్తున్నారో చెప్పుకొచ్చారు. ఇక ఇప్పుడు మరోసారి సోషల్ మీడియా వేధికగా మూసీ అంశంపై పోస్టు పెడుతూ ఎమోషనల్ అయ్యారు.

మూసీ నదిని ప్రక్షాళన చేసి హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి నగరంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తుందని, ఎన్ని శక్తులు అడ్డుపడినా ప్రక్రియ పూర్తి చేసే బాధ్యతను కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**మూసీ ఒక వరం కావాలి..**

"నదుల వెంట నాగరికత వర్ధిల్లాలి నదులను కబళిస్తే.. మనిషి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ప్రజా ఆరోగ్యం పటిష్ఠ ఆర్థికం పర్యావరణ కోణాల్లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో అభివృద్ధి



చెందాల్సిన హైదరాబాద్‌కు మూసీ ఒక వరం కావాలి. కానీ, శాపంగా మిగిలిపోకూడదు. మూసీ ప్రక్షాళన చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ సంకల్పం. ఈ తరానికే కాదు.. తరతరాలకు మేలు చేసే నిర్ణయం. ఈ నిర్ణయానికి అండగా నిలవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ట్విట్టర్‌లో(ఎక్స్)లో సీఎం రేవంత్ ఓ పోస్ట్ చేశారు.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాం..**

కాగా.. మూసీ పరీవాహక ప్రాంతం మురికి కూపంగా మారి.. హైదరాబాదీలకు విష వాయువులు అందిస్తుందని, దుర్భరంగా మారిన వారి జీవన విధానం మార్చేందుకు మూసీని ప్రక్షాళన చేసి, పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. మూసీ వెంట నరకం అనుభవిస్తోన్న పేదవారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే రోజుల్లో యాదవులకు అత్యధికంగా సీట్లు ఇస్తామని, కార్పొరేటర్లు, ఎమ్మెల్యే, ఎంపీ, ప్రజాప్రతినిధులుగా అవకాశాలు పెంచి నాయకులుగా తీర్చిదిద్దే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

**బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపడతాం..**

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును అడ్డుకోవాలని చూసేవారు కుక్కచావు చస్తారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుల్డోజర్లు ఎక్కించి అయినా ప్రాజెక్టును చేపట్టి తీరతామని ప్రకటించారు. మూసీ కాలుష్యం వల్ల ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అణుబాంబుతో కలిగే ప్రమాదం కంటే ఎక్కువ దుష్పరిణామాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగా ఉండాల్సిన మూసీ.. శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పునరుజ్జీవంతోనే వారికి ఆ సమస్య నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ గంగా, సబర్మతి నదులను రూ.40 వేల కోట్లతో సుందరీకరణ చేసుకుంటే, తాను తెలంగాణ ముఖ్యమంత్రిగా మూసీ పునరుజ్జీవం చేయొద్దా? అని ప్రశ్నించారు. ప్రధాని చేసిన పనిని మెచ్చుకుంటూ.. మూసీ ప్రక్షాళనపై నకిలీ బీజేపీ నేతలు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. కమీషన్ల కోసమే మూసీ ప్రాజెక్టు చేపట్టానని బీఆర్ఎస్ అంటోందని, ఈ మూసీ ప్రక్షాళన చేయకపోతే తన జన్మ దండగ అని భావోద్వేగానికి లోనయ్యారు. "రూ.1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపట్టి.. రూ.25 వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నామంటున్నారని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుంది

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని.. ముఖాముఖీ కార్యక్రమానికి రావడం జరిగిందని అన్నారు. ప్రజావాణితో పాటు.. పార్టీ భావజాలన్ని నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను,ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకున్నామని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎప్పుడు గడిల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని ఉద్ఘాటించారు. విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టీ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా..డైట్ చార్జీలు 40శాతం పెంచి అందిస్తున్నామని చెప్పారు..చాలా పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు.

**ఉద్యోగాలు కల్పించేలా చర్యలు..**

"రాష్ట్ర సాధనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు..ప్రభుత్వం రాగానే టీజీపీఎస్సీ ప్రక్షాళన చేసి.. 50వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. పదేళ్లలో గ్రూప్– 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలి వదిలేశారు. బీఆర్ఎస్ నేతల కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాల భర్తీ చేస్తున్నాం. మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీనీ సైతం ప్రభుత్వం కట్టనుంది. మహిళ సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం



చేస్తుంది. 60 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాం. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం. కుల గణన చారిత్రాత్మక విజయం. దేశానికి తెలంగాణ మోడల్‌గా కుల గణన నడుస్తుంది. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారు. వనరులు ప్రజలకు సమానంగా పంచాలని కోరుకునే వారు కుల గణనకు మద్దతు తెలపాలి" అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

మహిళలను కోటీశ్వరులు చేయడం లక్ష్యం

ప్రజా ప్రభుత్వం ప్రజలతో మమేకం అవుతూ ప్రజల సమస్యలు తెలుసుంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అందుకోసమే ముఖాముఖీ కార్యక్రమం కి వచ్చామని తెలిపారు. ప్రలజావాణితో పాటు.. పార్టీ భావజాలం నమ్మి.. ఓటేసిన ప్రజల అభిప్రాయాలను, ఇబ్బందులను తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం తీసుకువచ్చామని చెప్పారు. గత ప్రభుత్వం ఎప్పుడూ గడీల మధ్య ఉండి పాలన చేసిందని విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజా పాలన చేస్తుందని అన్నారు.విద్య, వైద్యం మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తోందని చెప్పారు. పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్ చార్జీలు 40 శాతం పెంచి అందిస్తున్నామని వెల్లడించారు. అనేక పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం రాగానే ుఉఖూఅ ప్రక్షాళన చేసి 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు సరిగ్గా నిర్వహించాలేక గాలికి వదిలేశారని విమర్శించారు. ఃఖీూ కుటిల ప్రయత్నాలను తట్టుకొని ఉద్యోగాలను భర్తీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ.. ఆ వడ్డీని ప్రభుత్వం కట్టనుందని చెప్పారు.మహిళా సంఘాలతో వెయ్యి మెగా ఓల్ట్ ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. 60 ఇఎ లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ముందుకు వెళ్లేలా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని చెప్పారు. ఇది పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వమని, కుల గణన చారిత్రాత్మక విజయమని అన్నారు. దేశానికి తెలంగాణ మోడల్ గా కుల గణన నడుస్తుందని తెలిపారు. కుల గణనను అడ్డుకోవాలని దోపిడీ దారులు ప్రయత్నం చేస్తున్నారని, వనరులు ప్రజలకు సమానం చేస్తామని హామీ ఇచ్చారు.

# రా సామి... సభకు రా...

## కేసీఆర్ ఇగో టచ్ చేసే పనిలో రేవంత్

**వరంగల్ :** మొన్నటి వరకు గులాబీ దళపతి మౌనం తెలంగాణ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా కొనసాగింది. ఇప్పుడు సీఎం రేవంత్ బరస్ట్ అవడం టాక్ ఆఫ్ ది పాలిటిక్స్‌గా మారుతోంది. ఏడాది ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తోన్న సభల్లో..బీఆర్ఎస్ అధినేతను టార్గెట్ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఏకంగా కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిస్తానని చెప్పి ఓడించా..పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా సీట్లే అని చెప్పా.. చేసి చూపించా..మళ్లీ చెప్తున్నా బీఆర్ఎస్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వను రాసి పెట్టుకోండి అంటూ సవాల్ చేస్తున్నారు రేవంత్. అంతేకాదు దమ్ముంటే అసెంబ్లీకి రావాలంటూ గులాబీ దళపతి ఇగోను టచ్ చేసి ప్రయత్నం చేస్తున్నారు సీఎం.మౌనంగా ఫామ్ హౌస్‌లో పడుకుంటే నీ సంగతి తేలవదనుకోకు..నీ ముందు తెలుసు..నీ వెనక తెలుసు..నీ ఉపాయం తెలుసు..ఉబలాటం తెలుసు అంటున్నారు రేవంత్. మొన్నటి వరకు కేసీఆర్ ఎక్స్‌పైరీ మెడిసిన్ అన్న రేవంత్..ఇప్పుడు ఒక్కసారిగా బీఆర్ఎస్ అధినేత టార్గెట్ చేసి మాట్లాడటం హాట్ టాపిక్ అవుతోంది. అయితే కొన్నాళ్లుగా కేసీఆర్ మౌనంగా ఉంటున్నారు. అవసరమనిపిస్తే పార్టీ నేతలను ఫాంహౌస్‌కు పిలిచి మాట్లాడుతున్నారు.ఈ మధ్యే పాలకుర్తి నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడిన గులాబీ బాస్ ఎక్కడా రేవంత్ పేరు ప్రస్తావించలేదు. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైంది.. ఫ్యూచర్ అంతా బీఆర్ఎస్‌దేనని చెప్పారు కేసీఆర్. రేవంత్ మాత్రం కేసీఆర్ చేసిన కామెంట్స్‌ను ప్రస్తావిస్తూ తెలంగాణ ఏం కోల్పోయిందో చెప్పాలంటూనే..పర్సనల్ అటాకింగ్‌కు దిగుతున్నారు. దమ్ముంటే అసెంబ్లీకి రా అని సవాల్ చేయడం వెనక..కేసీఆర్‌ను రెచ్చగొట్టే ఎత్తుగడ ఉందన్న చర్చ జరుగుతోంది.వరంగల్ సభలో రేవంత్ చేసిన నాలుగు కామెంట్స్ చాలా ఇంట్రెస్టింగ్‌గా మారాయి. ఫాంహౌస్‌లో



మౌనంగా పడుకుంటే నీ సంగతి తెల్వదనుకోకు..నీ ముందు తెలుసు.. వెనక తెలుసు..నీ ఉపాయం, ఉబలాటం తెలుసు అన్నారు. కేసీఆర్ ఉపాయానికి తన దగ్గర విరుగుడు కూడా ఉందంటున్నారు రేవంత్. అసలు కేసీఆర్ ఫాంహౌస్‌లో ఏం చేస్తున్నారు? ఇదే ఇప్పుడు చర్చనీయాంశం అవుతోంది. అందరు అనుకుంటున్నట్లే మౌనంగా ఉంటూ కేసీఆర్ తన పని తాను చేసుకుంటూ పోతున్నారా? కేసీఆర్ చేస్తున్న ఉపాయం ఏంటి? రేవంత్ మాటల్లో అర్థమేంటి.? ఇదే ఇప్పుడు తెలంగాణ గడ్డ మీద హాట్ టాపిక్‌గా మారింది.ఇంతకీ కేసీఆర్ ఏం ప్లాన్ చేస్తున్నట్లు? గులాబీ దళపతి వ్యూహరచనేంటి? కేసీఆర్ వేస్తున్న ప్లాన్ ఏంటో రేవంత్‌కు తెలిసిపోయిందా? అందుకే అంతా తెలుసు..నీ ఉపాయానికి విరుగుడు ఉందంటున్నారా? అసలేం జరుగుతోందనేది ఆసక్తికరంగా మారింది. ఇంతకీ కేసీఆర్ ఏం ప్లాన్ చేస్తున్నారు? దానికి రేవంత్ దగ్గర ఉన్న విరుగుడు ఏంటిది? ఇదే ఇప్పుడు టాక్ ఆఫ్ తెలంగాణ పాలిటిక్స్‌గా మారింది. రేవంత్ దగ్గర ఉన్న విరుగుడు అరెస్టులేనా? అనేది కూడా డిస్కషన్ పాయింట్ అవుతోంది.కేసీఆర్ సైలెంట్‌గా ఉండటంపై తెలంగాణ ప్రజల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలనే గులాబీ బాస్ సైలెంట్‌గా ఉంటున్నారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కానీ రేవంత్ మాటలను బట్టి చూస్తుంటే కేసీఆర్ మౌనం వెనక ఏదో ఉందన్న చర్చ తెరపైకి వస్తోంది. అంతేకాదు కేసీఆర్ తన పేరు ప్రస్తావించకుండా విమర్శించడం..ఫాంహౌస్‌లో ఉండే వ్యూహరచణ చేస్తూ ప్రభుత్వంపై వ్యతిరేకత సృష్టిస్తున్నారని రేవంత్ ఆగ్రహంతో రగిలిపోతున్నారట. అందుకే అసెంబ్లీకి రావాలంటూ సవాల్ చేస్తున్నారట. కేసీఆర్ బయటికి వచ్చి తన పేరు ప్రస్తావించి మాట్లాడినా..లేక అసెంబ్లీకి వచ్చినా బీఆర్ఎస్ హయాంలో అక్రమాలు చేశారంటూ కార్నర్ చేసి ఆయనను సైలెంట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట.ఎంతసేపు తాను కేసీఆర్ మీద మాట్లాడుతుంటే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళు_న్నాయని..కేసీఆర్ తనను విమర్శిస్తే ఆయన మీద మరింత అగ్రెసివ్‌గా కామెంట్స్ చేయొచ్చని రేవంత్ భావిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ మాత్రం రేవంత్‌కు కౌంటర్ ఇవ్వడానికి కేటీఆర్, హరీశ్ ఇద్దరూ చాలంటోంది. రేవంత్ అయితే కేసీఆర్‌నే టార్గెట్ చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే రెచ్చగొట్టి గులాబీ బాస్‌ను ప్రజల్లోకి తీసుకొచ్చే ప్లాన్ జరుగుతోందన్న టాక్ వినిపిస్తోంది. కేసీఆర్ మౌనాన్ని బద్దలు చేయాలని..ఆయన ఏదో ప్లాన్ చేస్తున్నారన్న చర్చకు ఎండ్ కార్డ్ వేయాలని అనుకుంటున్నారట రేవంత్. అందుకే కేసీఆర్ ఇగోను టచ్ చేసేలా మాట్లాడుతున్నారని అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు.తన మాటలకు కేసీఆర్ రియాక్ట్ అయి అసెంబ్లీకి వస్తే..పొలిటికల్ సినారియోను తనకు అడ్వాంటేజ్‌గా మార్చుకోవచ్చనేది రేవంత్ ప్లాన్ అంటున్నారు. మరి రేవంత్ సవాల్‌ను స్వీకరించి కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా..పోనీ రేవంత్ కామెంట్స్ మీద కేసీఆర్ రియాక్ట్ అయినా అవుతారా అనేది అంటే డౌటే అంటున్నారు పొలిటికల్ ఎనలిస్టులు. రేవంత్ రెచ్చగొడితే కేసీఆర్ బయటికి వస్తారా లేక ఎప్పుడు మౌనం వీడాలో తనకు తానే నిర్ణయించుకుని బయటికి వస్తారా అనేది చర్చనీయాంశం అవుతోంది. సీఎం, మాజీ సీఎం ఎత్తుగడల్లో ఎవరు పైచేయి సాధిస్తారనే కూడా టైమే డిసైడ్ చేయనుంది.

## డిసెంబర్ 9వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు

-మొదటిపేజీ తరువాయి

తేదీతో రేవంత్ సర్కార్ ఏడాది కాలం పూర్తి చేసుకోనుంది. దీంతో మంత్రివర్గ విస్తరణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిసింది. అయితే మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల తర్వాతే మంత్రివర్గ విస్తరణ ఉంటుందని వినిపిస్తోంది. కానీ ఆలోపే మంత్రివర్గాన్ని విస్తరించేందుకు కసరత్తు జరుగుతోందని కూడా సమాచారం అందుతోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికలపై కూడా గవర్నమెంట్ కసరత్తు చేస్తోందని తెలుస్తోంది. త్వరలో సర్పంచ్ ఎలక్షన్స్ నిర్వహించాలని భావిస్తోందట.

**పెన్షన్ పెంపుపై నిర్ణయం..**

పంచాయతీ ఎన్నికలకు ముందే ఆసరా పెన్షన్, రైతు భరోసా పథకం కింద ఇచ్చే మొత్తాన్ని పెంచేందుకు రేవంత్ సర్కారు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఎలక్షన్స్‌కు ముందు పెన్షన్, రైతు భరోసాను పెంచితే ప్రభుత్వానికి మంచి పేరుతో పాటు పార్టీకి మైలేజీ వస్తుందని భావిస్తున్నారట. అసెంబ్లీ సమావేశాలు, పంచాయతీ ఎన్నికల మీద ఫోకస్ పెట్టిన సీఎం రేవంత్.. ఇంకోవైపు ప్రతిపక్షాలను కూడా టార్గెట్ చేయాలని అనుకుంటున్నారట. ఇందులో భాగంగానే కొండపోచమ్మ సాగర్ దగ్గరలోని మాజీ మంత్రి హరీష్ రావు ఫామ్‌హౌస్‌పై విచారణ జరిపించాలని డిసైడ్ అయ్యారట.

## బీఆర్ఎస్ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ :** మహబూబాబాద్‌లో బీఆర్ఎస్ పార్టీ చేపట్టనున్న గిరిజన రైతు మహా ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గిరిజన రైతు ధర్నాకు అనుమతించింది. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది హైకోర్టు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధర్నా చేపట్టేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. వెయ్యి మందితో ధర్నా చేపట్టొచ్చని న్యాయస్థానం స్పష్టం చేసింది. అయితే బీఆర్ఎస్ మాత్రం 50 వేల మందితో మహా ధర్నా చేపడతామని మొదట ప్రకటించింది. ఇప్పుడు హైకోర్టు తీర్పుతో.. తక్కువ మందితోనే ధర్నా కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉంది. మహబూబాబాద్‌లో గిరిజన రైతుల మహాధర్నాకు అనుమతి కోరుతూ బీఆర్ఎస్ పార్టీ పోలీసుల అనుమతి కోరింది. కానీ, పోలీసులు ఈ ధర్నాకు అనుమతి నిరాకరించారు. తొలుత పోలీసులు ఎలాంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో.. బీఆర్ఎస్ ముఖ్యనేతలంతా జిల్లా ఎస్పీ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా చేపట్టారు. మహా ధర్నాకు అనుతి ఇచ్చే వరకు కదిలేది లేదని ప్రకటించారు. చివరకు ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో.. హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ నేతలు. వాదనలు విన్న ధర్మాసనం.. బీఆర్ఎస్ మహా ధర్నాకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. ఇదేం పాలన అంటూ సీఎం రేవంత్‌పై ఘాటైన విరమ్మలు చేశారు.

**కేటీఆర్ పోస్టు సారాంశం..**

'ఇప్పుడు అక్కడ ఎన్నికలు లేవు–మరి ఈ పోలీసుల లాంగ్ మార్చ్ ఏంటి? అక్కడ గొడవలు ఏం జరగలేదు ?–మరి పోలీసుల హెచ్చరికలు ఎందుకు? అసలు మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ఏం జరుగుతుంది ? శాంతియుతంగా సభ నిర్వహించుకుంటామంటే అవకాశం కూడా ఇవ్వని దుస్థితి ఎందుకు వచ్చింది ? ఇది ప్రజాపాలన ఎలా అవుతుంది ? ఇది ముమ్మాటికీ నిర్బంధ పాలన, నిరంకుశ పాలన, కంచెల పాలన, కక్షల పాలన, ఆంక్షల పాలన.. మొత్తంగా రాక్షస పాలన.. ఖబర్దార్ రేవంత్.. ఇది తెలంగాణ. ఎంత అణచివేస్తే అంత తిరుగుబాటు వస్తుంది. జై తెలంగాణ.' అంటూ పోస్ట్ చేశారు కేటీఆర్.

**ఖమ్మం మార్కెట్‌లో ధర్నా..**

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం మార్కెట్‌లో ధర్నా చేపట్టనున్నారు. ఈ ధర్నాలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, హరీష్ రావు, గంగుల కమలాకర్, ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలు పాల్గొననున్నారు. గురువారం రాత్రికే ఖమ్మం చేరుకోనున్నారు మాజీ మంత్రులు హరీష్ రావు, గంగుల కమలాకర్. శుక్రవారం ఉదయం 7 గంటలకు పత్తి కొనుగోలు చేయాలంటూ ధర్నా చేపట్టనున్నారు.

## అన్నింటిలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

-మొదటిపేజీ తరువాయి

అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రాష్ట్రంలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారన్నారు. మరోపక్క సివిల్ సప్లై కమిషనర్ 70 లక్షల మెట్రిట్ టన్నుల ధాన్యాన్ని కొంటామని ప్రకటించడం పట్ల ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. మధ్యలో 20 లక్షల మెట్రో టన్నుల ధాన్యం ఎక్కడికి పోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన సగం ధాన్యం దళారుల పాలయిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దళిత గిరిజన అసైన్డ్ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం కొల్లగొడుతోందని విమర్శించారు. కంపెనీ నిర్మాణాల కోసం ఆ భూములను తమ అనుయాయులకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న కేటీఆర్‌పై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని మండిపడ్డారు. బ్లాక్మెయిల్ రాజకీయాలకు సీఎం తెరలేపుతున్నారన్నారు. రంగనాయక సాగర్ దగ్గర ఇరిగేషన్ భూములను కబ్జా చేశానని తనపై రేవంత్ రెడ్డి తప్పుడు ఆరోపణ చేశారని తెలిపారు. పచ్చకామర్ల వాడికి లోకమంతా పచ్చగా అన్నట్లు కబ్జాలు చేసే చరిత్ర రేవంత్ ది అంటూ వ్యాఖ్యలు చేశారు. రైతుల పట్టా భూములను ధరణి ద్వారా 13 ఎకరాలు కొని రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. "ఒక గుంట కానీ, ఒక ఎకరా కానీ ఇరిగేషన్ భూమి కానీ, ప్రభుత్వ భూమి కానీ తీసుకున్నట్టు నా చరిత్రలో లేదు. ఏ భూమిని అయితే నేను రిజిస్ట్రేషన్ చేసుకున్నానో ఆ భూమిలోనే నేను కబ్జాలో ఉన్నాను. నువ్వు ఎప్పుడు వస్తావు రా రేవంత్ రెడ్డి. నీ సమక్షంలోనే సర్వే చేద్దాం" అంటూ హరీష్ రావు సవాల్ విసిరారు. ఎన్ని బ్లాక్ మెయిల్ చేసిన భయపడేది లేదని.. బీఆర్ఎస్ పార్టీ తరపున రైతుల పక్షాన రేవంత్‌ను ప్రశ్నిస్తూనే ఉంటామని హరీష్ రావు స్పష్టం చేశారు.

**ఇవి కూడా ఆయన ఖాతాలోనే వేసుకుంటారేమో..!**

రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు సెటైర్లు

కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి 11 నెలలు అవుతున్నా ఇప్పటి వరకు ఏ ఒక్క కొత్త నోటిఫికేషన్ రాలేదు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్ల రిక్రూట్‌మెంట్‌ను మాత్రమే భర్తీ చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కానీ తానేదో కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి, ఉద్యోగాలు భర్తీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి బిల్డప్ ఇస్తున్నారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు భర్తీ చేశానని ఆయా వేదికల మీద తప్పుడు ప్రకటనలు చేస్తున్నారు రేవంత్ రెడ్డి. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన పోలీసు పరీక్షల్లో ఎంపికై, ఉద్యోగాలు పొంది 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని విధుల్లో చేరబోతున్న 8,047 పోలీసు కానిస్టేబుల్‌లకు హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. నీతి, నిజాయితీలతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతలు కాపాటంలో నిమగ్నం కావాలని, ఉద్యోగ నిర్వహణలో రోల్ మోడల్‌గా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్టు పేర్కొన్నారు. నోటిఫికేషన్లు ఇవ్వకుండానే పది నెలల్లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేశామని గోబెల్స్ ప్రచారం మొదలు పెట్టిన రేవంత్ రెడ్డి.. ఇవి కూడా ఆయన ఖాతాలోనే వేసుకుంటారేమో అని హరీశ్‌రావు సెటైర్లు వేశారు.


## సంపాదకీయం

# శ్రీలంక ఎన్నికల్లో వామపక్షం రికార్డు

సెప్టెంబరు 21న జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో తొలిసారిగా వామపక్ష నేత అనుర కుమార దిశనాయకే విజయం ఒక పెద్ద మలుపు.నవంబరు 14న జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో గత అనేక రికార్డులను బద్దలు కొట్టి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) మూడింట రెండొంతుల మెజారిటీతో 225కు గాను 159 సాధించి లంక చరిత్రలో సరికొత్త రికార్డు నమోదు చేసింది. ఈ పార్టీకి గరిష్టంగా 130 స్థానాలు వస్తాయని ఎన్నికల పండితులు అంచనాలు వేశారు. జనతా విముక్తి పెరుమన(సంఘటన), దానితో పాటు మరో 27 వామపక్ష పార్టీలు, సంస్థలు, ప్రజా సంఘాలు కలసి నేషనల్ పీపుల్స్ పవర్(ఎన్‌పిపి) పేరుతో ఒక కూటమిగా పోటీ చేశాయి. అన్నింటికంటే ముఖ్య అంశం తమిళ, ముస్లిం మైనారిటీలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆ పార్టీ చొచ్చుకుపోవటం ఎవరూ ఊహించని పరిణామం. సోమవారం నాడు కొత్త మంత్రివర్గం కొలువు తీరింది. లంక ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాన్ని నూతన ప్రభుత్వం ఎలా పరిష్కరిస్తుందో అన్న అనుమానాలను పరిశీలకులు వ్యక్తం చేస్తుండగా వామపక్ష ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆశలు, విశ్వాసం ప్రజల్లో వ్యక్తమైంది. గత ప్రభుత్వం ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల అమలు ప్రజల్లో వ్యతిరేకతను పెంచటం కూడా ఎన్‌పిపి విజయానికి దోహదం చేసిందని చెప్పవచ్చు. అధ్యక్ష ఎన్నికల్లో అనుర కుమారకు 42.3శాతం ఓట్లు రాగా పార్లమెంటు ఎన్నికల్లో 61.68శాతం వచ్చాయి. 2010 ఎన్నికల్లో మహింద్ర రాజపక్సే పార్టీకి 60.33శాతమే ఇప్పటి వరకు రికార్డు. అదే విధంగా పార్లమెంటులో 2020ఎన్నికల్లో అదే పార్టీకి 145 సీట్ల రికార్డును 159తో ఎన్‌పిపి బద్దలు కొట్టింది.ఇరవై రెండు జిల్లాలకు గాను 2010రాజపక్సే 19చోట్ల ఎక్కువ సీట్లు సంపాదించగా ఈసారి ఎన్‌పిపి 21 జిల్లాల్లో మెజారిటీ సాధించింది. తమిళులు మెజారిటీగా ఉన్న బట్టికలోవాలో మాత్రమే రెండోస్థానంలో ఉంది. వీటన్నింటిని చూసినపుడు కేవలం మెజారిటీ సింహాళీయుల, మైనార్టీ వ్యతిరేకుల పార్టీ అన్న ముద్రను ఎన్‌పిపి పోగొట్టుకుంది. ఇది ఎలా జరిగింది, కారణాలేమిటి? అన్న విశ్లేషణలు జరుగుతున్నాయి. జాతుల పరంగా మెజారిటీ, మైనార్టీ సామాజిక తరగతుల ఛాంపియన్లుగా తరతరాలుగా ముద్ర పడిన పార్టీల మీద జనం విశ్వాసం కోల్పోవటమే దీనికి ప్రధాన కారణం. కరోనాకు ముందు దీర్ఘకాలం ఉన్న ఉగ్రవాద సమస్య, తరువాత తలెత్తిన ఆర్థిక సంక్షోభాలతో అందరూ దెబ్బతిన్నారు. దుర్భరపరిస్థితుల నుంచి సాంప్రదాయ పార్టీలేవీ గట్టెంకించలేవన్న భావన ఓటర్లలో బలంగా తలెత్తింది. అధ్యక్ష ఎన్నికల తరువాత ఎస్‌జెపి అనురకుమారను వ్యతిరేకించే శక్తులు చేతులు కలిపితే పార్లమెంటులో మెజారిటీ సాధిస్తారని వేసిన అంచనాలన్నీ తప్పాయి. లంక రాజ్యాంగం ప్రకారం 225 స్థానాలలో 196 మందిని నియోజకవర్గాల ప్రాతిపదికన ఎన్నుకుంటారు.మరో 29 స్థానాలను పార్టీలకు వచ్చిన ఓట్ల దామాషా ప్రకారం వాటికి సీట్లు కేటాయిస్తారు. ఎన్‌పిపి 141నియోజవర్గాల్లో గెలవగా దామాషా ఓట్లతో 18 స్వంతం చేసుకుంది. 2020 ఎన్నికలలో ఎన్‌పిపికి కేవలం మూడు స్థానాలు మాత్రమే వచ్చాయి. ఐదేండ్ల క్రితం కేవలం 3.16శాతం ఓట్లు తెచ్చుకున్న వామపక్ష నేత 42.3శాతం ఓట్లతో ప్రథమ స్థానంలో నిలవటం, రెండవ ప్రాధాన్యతా ఓట్లలెక్కింపులో 55.89శాతం ఓట్లతో విజయం సాధించటం తెలిసిందే.ఆ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీ ఎస్‌జెపి అభ్యర్థి సాజిత్ ప్రేమదాస 32.76శాతం, అధ్యక్షుడు రానిల్ విక్రమ సింఘే(ఎన్‌డిఎఫ్) స్వతంత్ర అభ్యర్థిగా 17.27శాతం ఓట్లతో మూడో స్థానంలో ఉన్నారు. మిగిలిన ఓట్లను 35 మంది ఇతర అభ్యర్థులు తెచ్చుకున్నారు. అక్కడి విధానం ప్రకారం అధ్యక్ష పదవికి ఎందరైనా పోటీ పడవచ్చు. ప్రతి ఓటరూ ముగ్గురికి ప్రాధాన్యతా క్రమంలో ఓటు వేయవచ్చు.నిబంధన ప్రకారం 50శాతం పైగా ఓట్లు తెచ్చుకున్నవారినే విజేతగా ప్రకటిస్తారు. అలా రాని పక్షంలో మొదటి ఇద్దరిని మినహాయించి మిగిలిన వారిని పోటీ నుంచి తొలగిస్తారు. వారికి వచ్చిన ఓట్లలో రెండో ప్రాధాన్యతా ఓట్లు ఎవరికి ఉంటాయో వారికి కలిపి 50శాతంపైగా తెచ్చుకున్నవారిని విజేతగా నిర్ధారిస్తారు. ఆ ప్రకారం వామపక్ష నేతకు 55.89 శాతం వచ్చాయి. శ్రీలంక నూతన రాజ్యాంగం ప్రకారం 1982 తరువాత జరిగిన ఎన్నికల న్నింటిలో గెలిచిన వారందరూ మొదటి రౌండులోనే 50శాతం పైగా సంపాదించుకొని గెలి చారు. తొలిసారిగా రెండో ప్రాధా న్యత ఓటును పరిగణన లోకి తీసుకొని విజేతను నిర్ణయిం చారు. ముందే చెప్పు కున్నట్లు పార్లమెంటు ఎన్నికల్లో కూడా కొత్త రికార్డులు నమోద య్యా యి. వామపక్ష ఎన్‌పిపికి వ్యతి రేకంగా సాజిత్ ప్రేమదాస, రానిల్ విక్రమసింఘే తమ విబేధాలను పక్కన పెట్టి ఒకే అభ్యర్థిని నిలిపారు. అయినప్పటికీ ఫలితం లేకపోయింది. అధ్యక్ష ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు కలిపి 50శాతంపైగా ఓట్లు వచ్చాయి. అదే పార్లమెంటు ఎన్నికలలో ఎస్‌జెపికి 17.66. ఎన్‌డిఎఫ్‌కు 4.49శాతం చొప్పున ఓట్లు వచ్చాయి. ఎస్‌జెపికి అంతకు ముందు 54 సీట్లు ఉండగా ఈసారి 40కి తగ్గాయి. ఎన్‌డిఎఫ్‌కు కొత్తగా ఐదు సీట్లు వచ్చాయి. తిరుగులేని సోదరులుగా పేరుతెచ్చుకొని, అత్యంత హీన చరిత్రను మూటగట్టుకున్న శ్రీలంక పొడుజన పెరుమన(ఎస్‌ఎల్‌పిపి)కి గత ఎన్నికల్లో 59శాతం ఓట్లు తెచ్చుకోగా తాజా ఎన్నికల్లో 2.57శాతం మాత్రమే తెచ్చుకొని పోటీ నుంచి వైదొలగాల్సి వచ్చింది. అదే పార్లమెంటు ఎన్నికల్లో 3.14శాతం ఓట్లతో 145లో 142 పోగొట్టుకొని కేవలం మూడు సీట్లు మాత్రమే తెచ్చుకుంది. శ్రీలంక 74 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో 38 ఏండ్ల పాటు అధికారంలో ఉండి చరిత్ర సృష్టించిన యుఎన్‌పి 0.59శాతం ఓట్లు తెచ్చుకొని ఒక్క సీటుకు పరిమితమైంది.అనూహ్యమైన అనుర కుమార విజయం తరువాత ఎన్‌పిపిలో ప్రధాన భాగస్వామిగా ఉన్న జనతా విముక్తి పెరుమన (జెవిపి) వైఖరిలో వచ్చిన మార్పు లేదా ఎత్తుగడల్లో భాగంగా అన్ని సామాజిక తరగుతులకు అది దగ్గరైంది. వారి విశ్వాసాన్ని చూర గొంది. అధ్యక్ష-పార్లమెంటు ఎన్నికల మధ్య ఉన్న రెండునెలల వ్యవధిని అది ఉపయోగించుకుంది. తమిళులు, ముస్లింలు గణనీయంగా ఉన్న ఉత్తర, తూర్పు ప్రాంతాలలో ఆ సామాజిక తరగతులకు చెందిన వారినే అభ్యర్థులుగా నిలిపారు. ఆ స్థానాల్లో అంతకు ముందు పాతుకుపోయిన నేతలందరినీ చిత్తు చిత్తుగా ఓడించారు. తమిళులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ఇలంకారు తమిళ అరసు కచ్చి(ఐటిఎకె) పార్టీ 1949 నుంచి పని చేస్తున్నది. తమిళులు ఎక్కువగా ఉన్న జాఫ్నా జిల్లాలోని నాలుగు సీట్లలో దీనికి ఒక సీటు రాగా ఎన్‌పిపి మూడు తెచ్చుకుంది. ఇలాంటిదే మరో జిల్లా బట్టికలోవాలో ఎన్‌పిపికి ఒకటి, ఐటిఏకి మూడు వచ్చాయి. ఇక్కడ మాత్రమే ఎన్‌పిపి వెనుకబడింది. పార్లమెంటు ఎన్నికల్లో 2.31శాతం ఓట్లు, ఎనిమిది సీట్లతో మూడోస్థానంలో ఉంది. అధ్యక్ష ఎన్నికల్లో తమిళులు ఉండే ప్రాంతాలలో కేవలం పదిశాతం అంతకంటే తక్కువ ఓట్లు తెచ్చుకున్న ఎన్‌పిపి పార్లమెంటు ఎన్నికలకు వచ్చేసరికి 25 నుంచి 42శాతం వరకు పెంచుకుంది. ఎన్‌పిపికి తిరుగులేని మెజారిటీ వచ్చిన కారణంగా అనేక పార్టీల మాదిరి అది కూడా నిరంకుశంగా వ్యవహరిస్తుందా అన్న చర్చను కూడా కొందరు లేవనెత్తుతున్నారు. లంక అధ్యక్షుడికి కార్యనిర్వాహక అధికారాలు ఉన్న కారణంగా గత పాలకులు అడ్డగోలుగా వ్యవహరించారు. దానికి పార్లమెంటులో మెజారిటీ కూడా తోడైంది. ఈ కారణంగానే అధ్యక్షుడు గొటబయ రాజపక్సే ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకోవటంతో తలెత్తిన నిరసన కారణంగా అధ్యక్ష భవనంపై దాడితో మిలిటరీ రక్షణతో దేశం వదలి పారిపోవాల్సి వచ్చింది. నూతన రాజ్యాంగాన్ని తీసుకువచ్చి అధ్యక్షుడికి ఉన్న అపరిమిత అధికారాలను తొలగిస్తామని గతంలో వాగ్దానం చేసిన పార్టీలేవీ నిలబెట్టుకోలేదు. ఇప్పుడు ఎన్‌పిపి కూడా అదే వాగ్దానం చేసింది.ఇది కూడా కొత్త రాజ్యాంగాన్ని తెస్తుందా, ఇతర పార్టీల బాటలోనే ఉన్నదాన్నే కొనసాగిస్తుందా అన్న అనుమానాలు ఉన్నాయి.లాటిన్ అమెరికాలో వామపక్షాలు అధ్యక్ష, ప్రధాని పదవులు పొందుతున్నప్పటికీ పార్లమెంట్లలో మెజారిటీ తెచ్చుకోలేని కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇప్పుడు లంకలో అలాంటి పరిస్థితి ఏర్పడకుండా స్పష్టమైన తీర్పు వచ్చింది. అందువలన ఎన్‌పిపి తన అజెండాను అమలు జరిపేందుకు ఎలాంటి చట్టపరమైన ఇబ్బందులు ఉండవు.

# సంగీత సరస్వతి బాల మురళీ


ప్రపంచ ప్రజల భాష సంగీతం. మనసును కదిలించేది, మనిషిలో చైతన్యాన్ని రగిలించేది సంగీతం. శిశుర్వేత్తి... పశు ర్వేత్తి... వేత్తిగాన రసఃఫణిః అని సంగీత ప్రాధాన్యత గురించి చెప్పారు. అవధు లెరుగనిది, ఎల్లలు ఒల్లనిది, భాషాభేదాలు లేనిది. ప్రాంతీయతలు తెలియనిది సంగీతం ఒక్కటే. కర్నాటక సంగీతం అనగానే వెంటనే స్ఫురణకు వచ్చే పేరు మంగళంపల్లి బాల మురళీకృష్ణ. సంగీతాన్ని ఔపోసన పట్టిన మహాను భావుడు బాలమురళి. కీర్తనలు, ఎంకి పాటలు, తత్వాలు, లలిత గీతాలు, భక్తి గీతాలు.. ఆయన పాడింది పాట, ఆలపించింది రాగం అన్నట్లుగా ఉంటుంది. వేలాది కాసెట్లు, రికార్డు విడుదల చేశారు. బాలమురళీ కేవలం గాయకుడే కాదు, వాగ్గేయకారుడు కూడా. 72 మేళ కర్తల్లో కీర్తనలు రచించిన వాగ్గేయకారుడు ఆయన. లవంగి, త్రిశక్తి, మహతి లాంటి పెక్కు రాగాలు సృష్టించిన సంగీత సరస్వతి. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాల మురళీకృష్ణ. మంగళంపల్లి బాలమురళీకృష్ణ (జూలై 6, 1930 – నవంబర్ 22, 2016) కర్ణాటక సంగీత గాయకుడు, వయొలిన్ విద్వాంసుడు, వాగ్గేయ కారుడు, సినీ సంగీత దర్శకుడు, నటుడు గాయకుడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించు కున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేశారు. వయోలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలరు . భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించారు. పలు చిత్రాలకు సంగీతాన్ని అందించారు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకర గుప్తంలో పట్టాభి రామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించారు. తండ్రి స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణిం చడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించారు. కొచ్చర్లకోట రామరాజు ఆయన మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేసి, మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి వద్ద చేరాడు. తదనంతరం ఆయన శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన ప్రముఖ సంగీత కారుడు, వేణువు, వయోలిన్, వీణ విద్వాంసుడు. వయోలిన్ టీచర్ గా శంకర గుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవారు. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయ వాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, ఆయన గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన




సద్గురు ఆరాధ నోత్సవాల సందర్భంగా మొట్ట మొదటి సారిగా కచేరి చేశారు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ ఆయన పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచారు.తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగారు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతు డైన సంగీత ప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించారు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్ధులను చేసే గాత్రం, బాణీ సమకూర్పులో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీత కారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి, తర్వాత పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేశారు. ఈ కచేరీలు దేశంలో ప్రజాదరణ తీసుకు రావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహద పడ్డాయి. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మీ పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా ఆయన గాయకు డుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమైనారు. తర్వాత ఆయన గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు ఆయన చేత పాడించారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్య కశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో నారదుడిగా నటించారు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడారు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజ నేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘ సందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. 1976లో ఉత్తమ నేపథ్య గాయకుడిగా మంగళంపల్లి జాతీయ అవార్డు అందుకున్నారు. కన్నడ సినిమా మధ్వాచార్యకు అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, 1987లో ఉత్తమ సంగీత దర్శకుడిగాను జాతీయ అవార్డును సొంతం చేసుకున్నారు. 2001లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సంగీతంలో విశిష్ట పురస్కారం అందుకున్నారు. కర్నాటక సంగీతకారులలో పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అన్ని 3 జాతీయ పురస్కారాలూ పొందిన ఏకైక వ్యక్తి బాలమురళీకృష్ణ. జాతీయ పురస్కారాలతో పాటు ఎన్నో విశ్వవిద్యాలయాల నంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. సినీ సంగీత దర్శకునిగా, సినీ గాయకునిగా జాతీయ అవార్డులు, సంగీత కళానిధి, గాన కౌస్తుభగాన, కళాభూషణ, గాన గంధర్వ, గాయక శిఖామణి, జ్ఞాన శిఖామణి, జ్ఞాన చక్రవర్తి, గాన పద్మం, నాథ జ్యోతి, సంగీత కళా సరస్వతి, నాథ మహర్షి, గంధర్వ గాన సామ్రాట్, జ్ఞాన సాగర తదితర లెక్కలేనన్ని బిరుదులు వరించాయి. ఆయన తన గాత్రంతోనే కాకుండా వయోలిన్, మృదంగం తోనూ ఖ్యాతి గడించారు. ఆయన అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశారు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడారు. అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 25వేలకు పైగా కచేరీలు ఇచ్చిన గొప్ప గాయకుడు మంగళపల్లి బాలమురళీ కృష్ణ.

# చరిత్ర మరచిన వీరనారి

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం అంటే వెంటనే గుర్తుకు వచ్చేది ఝాన్సీ రాణి. 1857వ సంవత్సరం సిపాయిల తిరుగుబాటు ఒక చరిత్ర. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది ఝాన్సీ లక్ష్మీబాయి. బ్రిటిష్ పాలనకు లొంగక, వారికి తన రాజ్యం స్వాధీన పరచడానికి ససేమిరా ఇష్ట పడక, రాజ్య రక్షణ కోసం జరిగిన యుద్ధంలో ఝాన్సీ వీరోచిత పోరాటం, వీర మరణం గురించి అందరికీ తెలిసిందే. ఈ పోరాటంలో ఝాన్సీ లక్ష్మీబాయికి నమ్మిన బంటుగా, విశ్వాస పాత్రురాలిగా, ఆత్మార్పణం గావించిన ఒక వీరదళిత నారి గురించి చాలా మందికి తెలియదు. ఆమె ఝల్కారీబాయి... ఝల్కారీబాయి గురించి తెలుసుకోక పోవడం చరిత్రకు అన్యాయం జరిగినట్లే భావించాలి. ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి లక్ష్మీ బాయి.1857లో అలజడి రేగడంతో ఝాన్సీ పట్టణం విప్లవ కారులకు నిలయంగా మారింది. లక్ష్మీబాయి స్వచ్ఛంద సైన్యాన్ని సమీకరించడం ద్వారా ఆత్మరక్షణ బలోపేతం చేసింది. మహిళలను కూడా సైన్యంలో చేర్చుకుని వారికి ఆయుధ శిక్షణను ఇవ్వనారం భించింది. ఆమె దగ్గర సైన్యాధ్యక్షు లుగా ఉన్న వారంతా ఆమె యుద్ధం చేస్తున్న కారణానికి మద్దతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వారే. సెప్టెంబరు, అక్టోబరు 1857 లో ఆమె ప్రక్క రాజ్యాలైన దతియా, ఓర్చా రాజ్యాల నుంచి దాడిని విజయవంతంగా ఎదుర్కొన గలిగింది. హిందువులకు ఆవు పవిత్రం, ముస్లింలకు, పంది అసహ్యం. కానీ ఆంగ్లేయులు వాడే తూటాలకు ఆవు కొవ్వును, పంది కొవ్వును వాడేవారు. అది సహించలేని సిపాయిలలో తిరుగుబాటు మొదలయ్యింది. ఇది గ్రహించిన ఆంగ్లేయులు హిందువులను, ముస్లింలను అనేక ఇబ్బందులకు గురిచేసారు. అది సహించలేని సిపాయిలు ఆంగ్లేయులపై తిరుగు బాటు చేయాలని సంకల్పించు కున్నారు. రాజ్యాన్ని ఆంగ్లేయులు ఆక్రమించుకోగా పారిపోయిన ఝాన్సీలక్ష్మీబాయి తాంత్యాతోపే మొదలైన తిరుగుబాటు దార్లతో చేయి కలిపి ఢిల్లీ, కాన్పూరు, ఔధ్ , ఝాన్సీతోపాటు అన్నీ ప్రాంతాలలో ఒకేసారి తిరుగుబాటు చేయాలని నిర్ణయించు కున్నారు. కానీ బ్రిటీష్ వారు పెట్టిన బాధలకు ఓర్వలేని మంగల్ పాండే అనే భారతసిపాయి తిరుగుబాటు చేయడంపై ఆంగ్లేయులు అప్రమత్తమై ఝాన్సీ రాణిని నిర్బంధించి ఝాన్సి రాజ్యాన్ని కైవసం చేసుకున్నారు. ఇది భారత చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రామం. భారత నారీ క్షేత్రంలో మచ్చుతునక ఝాన్సీ లక్ష్మీబాయి. అయితే ఈ సమరంలో ఝల్కారీబాయి అనే వీరనారి పాత్ర మరువ లేనిది. ఝల్కారీబాయి (నవంబరు 22, 1830 – 1858) భారతీయ



మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖ పాత్ర పోషించింది. ఆమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధి గాంచిన 1857-58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తు చేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్ సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టు ముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పిం చుకుని కల్పి ప్రాంతంలో పోరాడు తున్న తిరుగుబాటు నాయకులను కలుసు కోవడానికి అనువుగా, ఝల్కారిబాయి తానే ఝాన్సీ లక్ష్మీబాయి నంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. 1858 జూన్ 17,లో రెండో రోజు యుద్ధములో రాణి మరణించింది. ఈ ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేయడం జరిగింది. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

# ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా కొండకల్ గ్రామంలో వివిధ చెరువులలో చేపల పంపిణీ





**శంకరపల్లి,నవంబర్21(సూర్యరేఖ)** ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం సందర్భంగా కొండకల్ గ్రామంలో గల వివిధ చెరువులలో చేపలను వేశారు..ఈ కార్యక్రమం గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు,గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య,గుత్తి బాబు, నర్సింలు, శంకరయ్య, ఎల్లయ్య, మహేందర్, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొని గ్రామంలో చేపల వేటను ప్రోత్సహిస్తూ చేపలను వేశారు.ప్రపంచ మత్స్య కారుల దినోత్సవం అనేది మత్స్య వృద్ధి, మత్స్య కారుల జీవితములో ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ గురించి చర్చించే రోజుగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారు.ఈ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నోంబర్ 21న జరుపుకుంటారు. మత్స్య వృద్ధి పరిశ్రమలో పనిచేసే కార్మికులు,తాపీగా చేపలు వేట,పర్యావరణ పరిరక్షణ అని పంచాయతీ సెక్రటరీ ఎల్లయ్య తెలిపారు. మత్స్య వృద్ధి పరిశ్రమకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా, మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని" కోరారు. ముదిరాజ్ సంఘ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ పంచాయతీ సెక్రటరీకి మద్దతు అందించారు.ఈ కార్యక్రమం చేపల పెంపకం, వాటి పరిరక్షణ,వేటలో అవసరమైన పర్యావరణ పరిష్కారాల ముదిరాజ్ సంఘ మత్స్యకారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నర్సింలు,గుత్తి బాబు,శంకరయ్య, ఎల్లయ్య, మహేందర్ ముదిరాజ్,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం





**ప్రజా ఆరోగ్యం-ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ బాధ్యత..**

**రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ**

**బెల్లంపల్లి,నవంబర్ 21(సూర్యరేఖ)**ఉత్తర తెలంగాణలోని మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టమని రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో 300 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రాష్ట్ర ఐ.టి., పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టి.జి.ఎం.ఎస్.ఐ.డి.సి.ఎం.డి. హేమంత్ బొర్కడే, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్,మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ సాగర్ రావు, తెలంగాణ మినిమమ్ వేజెస్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.హరీష్ రాజ్,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎం.డి. సులేమాన్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మంచిర్యాల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తామని,ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ఈ ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు మంచి ఆలోచన అని,పేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు, ప్రమాణాలతో కూడిన విద్య అందించడం ప్రభుత్వం బాధ్యతగా తీసుకుంటుందని తెలిపారు.వైద్య సేవల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా 90 శాతం వైద్యం ఇదే ప్రాంతంలో ఉచితంగా అందించి ప్రజలలో భద్రత,నమ్మకం కలిగిస్తామని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 6 పడకలను 30 పడకలకు అప్ గ్రేడ్ చేయడంతో పాటు మరిన్ని ఉప కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో 7 వేలకు పైగా వైద్య సిబ్బందిని నియమించడం జరిగిందని, సుమారు 54 వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని తెలిపారు.అత్యవసర సేవల సమయంలో వేగవంతమైన వైద్యం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అంబులెన్స్ సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, గిరిజన ప్రాంతాలలో 2, మండలానికి 1 చొప్పున అందించేందుకు కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు.ప్రతి 30-35 కిలోమీటర్లకు ఒక ట్రామా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని,రాష్ట్ర వ్యాప్తంగా 74 ట్రామా కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రజలు ప్రాణాపాయానికి గురి కాకుండా బ్లాక్ స్పాట్ ప్రాంతాలలో అంబులెన్సు్లు అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని కిడ్నీ డయాలసిస్ కేంద్రంలో 10 పడకలను 30 పడకలకు పెంచడంతో పాటు డయాబెటిక్ వ్యాధిగ్రస్తుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో అదనంగా 29 ఉప కేంద్రాల ఏర్పాటుతో పాటు మంచిర్యాల నియోజకవర్గంలోని వెంకట్రావుపేట,చెన్నూర్ నియోజకవర్గంలోని అంగ్రాస్ పల్లిలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,ఉత్తర తెలంగాణలో 4 క్యాన్సర్ కేంద్రాలు,వస్కులర్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.వైద్య సిబ్బంది సంఖ్యను పెంచి ప్రజలకు వైద్య సేవలను సంపూర్ణంగా అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మహిళలను విద్యావంతులను చేసి సమాజంలో అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలు రాష్ట్ర అభివృద్ధిలో జవాబుదారీగా ఉండాలని, సిద్ధాంత పరంగా సమాజ అభివృద్ధిలో భవిష్యత్తు నిర్ణయాలను జాగ్రత్తగా తీసుకోవాలని తెలిపారు.



అనంతరం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడు తూ. ప్రభుత్వం సంవత్సర కాలంలో అనేక రంగాలలో అభివృద్ధి సాధించిందని, ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. మంచిర్యాలలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా 7 నియోజకవర్గాలు, మహారాష్ట్ర,చత్తీస్ ఘడ్, ఇతర రాష్ట్రాల నుండి వైద్య సేవల నిమిత్తం వచ్చే ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను అందించడం జరుగుతుందని, ప్రజలకు భారం కాకుండా ఉచితంగా సేవలు అందించేందు కు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతని ఇస్తుందని, ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించేందుకు వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.అకుంఠిత దీక్షతో ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, మంచిర్యాలలో వరద ప్రభావిత ప్రాంతాలు ముంపుకు గురికాకుండా 262 కోట్ల రూపాయల వ్యయంతో కరకట్ట నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని,40 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలు అభివృద్ధి చేసి నాణ్యతా ప్రమాణాలతో విద్యను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం క్రింద అంతర్గత రహదారులను నిర్మిస్తూ మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధానం చేయడం ద్వారా వేగవంతమైన అభివృద్ధికి బాటలు వేస్తున్నామని తెలిపారు. జిల్లాలోపారిశ్రామిక వాడల అభివృద్ధికి ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు చిన్న, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటులో భాగంగా రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో మొదటిసారిగా మంచిర్యాల నియోజకవర్గంలోని దండేపల్లిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు జిల్లా ప్రజలకు మందులను అందుబాటులో ఉంచేందుకు డ్రగ్ స్టోర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 6 గ్యారంటీల అమలుకు ఆర్థిక క్రమశిక్షణతో చర్యలు చేపడుతున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్,లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,వసతి గృహ విద్యార్థులకు కాస్మొటిక్, డైట్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు.రూ.2 లక్షల రుణమాఫీలో భాగంగా రైతులకు 3 విడతలలో రాష్ట్ర వ్యాప్తంగా రూ.18 వేల కోట్లతో రుణమాఫీ క్రింద అందించడం జరిగిందని తెలిపారు.రైతు సంక్షేమంలో భాగంగా సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించడం జరుగుతుందని,సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ అందించామని,800 మెగావాట్ల సామర్థ్యంతో 3 పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తున్నామని,ఆర్థిక వ్యవస్థను సరిచేసి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందిస్తామని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ...జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దాదాపు 15 లక్షల మందికి ఉపయోగపడుతుందని,ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేని వారికి ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు.ఆసుపత్రి ఏర్పాటు కొరకు ప్రభుత్వం రూ.300 కోట్ల మంజూరు చేసిందని,225 పడకలతో మాత శిశు,425 పడకలతో ప్రభుత్వ ఆసుపత్రి కలిపి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం కొరకు ఈ ప్రాంతం నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానికంగా ఇక్కడే పూర్తి స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ద్వారా జిల్లాతో పాటు పక్క రాష్ట్రాల నుండి వచ్చే ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న డాక్టర్ మోహన్ నాయక్..



**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన బొమ్మ శివమల్లు(48)కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న లీలా గ్రూప్ చైర్మన్ ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ మోహన్ నాయక్ గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో రామావత్ రాజు,మాలావత్ భాస్కర్,శేరిపల్లి నర్సింలు, ఎగొండగౌరీ, ఎల్లం, మల్లేశం, సత్తయ్య గౌడ్, షేర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత..



**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మండలంలోని తిప్పనగుల్ల గ్రామానికి చెందిన దొమ్మట రేణుక రూ.54 వేలు,హర్షవర్ధన్ రూ. 34 వేలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో శేరిపల్లి నర్సింలు,రెడ్డి శెట్టి రమేష్,బెల్లం ఐలయ్య, మురళి మనోహర్, కనకరాజు,ముత్యాలు,ఎల్లం,రాంలు,జి.రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు..



**నిజాంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలను గురువారం నిర్వహించడం జరిగింది.మండల ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో నార్లాపూర్ ఉన్నత పాఠశాల,రెండవ స్థానంలో నస్కల్ ఉన్నత పాఠశాల, మూడవ స్థానంలో కల్వకుంట ఉన్నత పాఠశాల,లు నిలిచాయి.ప్రైవేట్ పాఠశాలల విభాగంలో మొదటి స్థానంలో గుడ్ షెపర్డ్ ఉన్నత పాఠశాల నిలిచింది.బహుమతి ప్రధానోత్సవంలో మండల విద్యాధికారి సాంగని యాదగిరి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ...ఇలాంటి పరీక్షలు విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచిని పెంపొందిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహేందర్,ఉపాధ్యాయులు అర్జున్, అనిత,ప్రదీప్ కుమార్, ఐలయ్య,సంతోష్,యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## చేప పిల్లలు వదిలిన ఎమ్మెల్యే సునీత రెడ్డి



**శివంపేట్,నవంబర్21(సూర్యరేఖ)** శివంపేట మండలం గోమారంలో మత్స్యశాఖ ద్వారా వచ్చిన చేప పిల్లల్ని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతరెడ్డి గురువారం పెద్ద చెరువు నీటిలో విడుదల చేశారు.గోమారం పెద్ద చెరువులో 54,910 బొచ్చ, రవు, మ్రిగాల,చేప విత్తనం,బిజిలీపూర్ వీరప్ప చెరువులో 54,682 చేప విత్తనం వదిలినట్లు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కుంట లక్ష్మణ్, మత్స్యశాఖ క్షేత్రాధికారి సంతోష్ కుమార్ తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, మాజీ జడ్పీ కోప్షన్ మెంబర్ మన్సూర్,నర్సాపూర్ ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పెద్ద పట్లూరి మాధవరెడ్డి, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వి.నీలిమ



**శివంపేట్,నవంబర్ 21(సూర్యరేఖ)** శివ్వంపేట మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి వి.నీలిమ గృహాన్ని తనిఖీచేశారు.ఈ సందర్భంగా చలికాలం కావున విద్యార్థులకు వేడి నీటిని అందించే పరికరాన్ని అందించాలని వార్డెన్ యాదయ్య కోరారు.ఈ సందర్భంగా విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ. బాగా కష్టపడి చదువుకొని ఉన్నంత స్థాయిలో ఉండాలని,పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత సాధించాలని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# గిరిజనుల జోలికి వస్తే సహించేది లేదు

**గిరిజనలపై పెట్టిన కేసు వెంటనే ఎత్తివేయాలి..**

**బంజారా సేవాలాల్ సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు రమేష్ నాయక్**



**టేక్మాల్,నవంబర్21(సూర్యరేఖ)**గిరిజన ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి భూములను బలవంతంగా లాక్కుంటురని మెదక్ జిల్లా బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్ మండిపడ్డారు.గురువారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ...ఫార్మా కంపెనీల పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూతురు అల్లుడు ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడం కోసం కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు. లగచర్ల గిరిజన రైతుల భూములు లక్కుంటున్నారు.జైలులో బాధిత రైతులు లగచెర్ల ఘటనలో జైలులో వున్న బాధితులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లగచేర్లా సందర్శించేందుకు బయలుదేరుతున్న గిరిజన నాయకులకు ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు.అక్కడి పరిస్థితులు నిజానిజాలు బయట ప్రపంచానికి తెలియకుండా ఆపేందుకు ముఖ్యమంత్రి ఎందుకంత తాపత్రయపడుతున్నారు.ఘటన జరిగిన రోజు రాత్రి ముఖ్యమంత్రి తమ్ముడు, కాంగ్రెస్ కార్యకర్తలు రైతులను భయభ్రాంతులకు గురిచేసి వారి నుండి భూములు గుంజుకున్న విషయం వాస్తవం కాద అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ఇలాంటి పరిస్థితి వుంటే మరి తన ఉనికికే ప్రమాదం వుందని భావించిన ముఖ్యమంత్రి 144 సేక్షన్ పెట్టి అక్కడి విషయాలు బయటకు తెలియకుండా ఎక్కడికక్కడ అందరినీ అడ్డుకుంటున్నారు. రైతులను విచక్షణ రహితంగా కొట్టి ఇవాళ్ళ జైల్ లో ఉంచడం చూస్తుంటే ముఖ్యమంత్రి ఒక నియంత లాగా కనపడుతున్నారు.గర్భిణీ మహిళా భర్తను కూడా తీసుకువచ్చి అందరిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు.రైతుల పక్షాన గిరిజన నాయకులు పోరాటం చేస్తుందని,వారి కుటుంబాలను కూడా కలుస్తామని అన్నారు. లగిచర్ల గ్రామానికి వెళ్తున్నా నాయకులను ఎందుకు అరెస్ట చేస్తున్నారని అన్నారు.అక్కడికి వెళ్తున్నా గిరిజన నాయకులను ఎందుకు అరెస్టు చేశారని, ముఖ్యమంత్రి తమ్ముడిని ఎందుకు అక్కడికి అనుమతించారని అన్నారు.అలా అనుమతించడంలో ఆంతర్యం ఏంటని అన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు మెదక్ జిల్లా రమేష్ నాయక్ చౌహాన్,విద్యార్థి సంఘం అధ్యక్షుడు నేనావత్, చంద్రశేఖర్, రెడ్యానాయక్,రాజునాయక్,టేక్మాల్ మండల్ విద్యార్థి అధ్యక్షుడు సురేష్ నాయక్, సుభాష్ నాయక్, మోహన్ నాయక్,శర్మన్ కుంట తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు సురేష్ నాయక్,బంజారా నాయకులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న టిపిసిసి అధికార ప్రతినిధి పల్లె రామచంద్రంగౌడ్ దంపతులు.



**రామాయంపేట,నవంబర్ 21(సూర్య రేఖ)**దతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ,కుల సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రామాయంపేట పట్టణంలో 3 వార్డులో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ దంపతులు వారి స్వగృహం నందు సమగ్ర సర్వే వివరములు పూర్తిగా అధికారులకు అందించారురు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. మున్సిపల్ పట్టణంలోని ప్రజలందరూ ఇంటింటికి సమగ్ర సర్వేకు ప్రజలు సహకరించి తమ పూర్తి వివరములు అధికారులకు తెలపాలని సూచించారు. మనకు రాబోయే రోజులలో ప్రభుత్వం నుండి అనేక రకమైన పథకాలు మనకు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.రేపటితో ముగియనున్న ఈ సమగ్ర సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించి పూర్తి వివరాలు అందించి ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు పొందాలని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎనిమినేటర్లు శిరీష, ప్రభాకర్ పంతులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పూజలో

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**




**తుర్కయంజాల్,నవంబర్ 21(సూర్యరేఖ)** మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో తాటి చెట్టు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విగ్రహం, ధ్వజస్తంభం ప్రతిష్టా మహొత్సవానికి విచ్చేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి,లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మా సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కమిషనర్ అమరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్,టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,నాయకులు, కొంతం యాదిరెడ్డి,సామ భీమ్ రెడ్డి,వంగేటి గోపాల్ రెడ్డి,డాక్టర్ రాగ్యనాయక్, అయ్యప్ప భక్తులు,తదితరులు పూజల్లో పాల్గొన్నారు.

## ఘనంగా రామాయంపేటలో ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం



**రామాయంపేట,నవంబర్ 21(సూర్యరేఖ)** ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం ఘనంగా రామాయంపేట ముది రాజ్ పెద్దమనుషులు మచ్చకార సంఘం పెద్దమనుషులు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు ముదిరాజ్ పుట్టి రాజు మాట్లాడుతూ... ప్రపంచ ముదిరాజ్ మత్స్య సహకార సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామాయంపేట పోలీస్ స్టేషన్ వద్ద జెండా ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రపంచంలోనే మత్స్యకారులకు ఎంతో గౌరవం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచంలో అన్ని రాష్ట్రాలలో మత్స్యకారులకు ప్రభుత్వాలు సబ్సిడీ రూపంలో ఎన్నో మంచి పనులు చేస్తున్నాయని ఆయన తెలిపారు.కొన్ని రాష్ట్రాలలో ముదిరాజ్ మచ్చకారులకు ఎలాంటి సౌకర్యాలు కలగడం లేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముదిరాజ్ మత్స్యకారులకు అనేక అభివృద్ధి పథకాలు,సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పోచమ్మల సిద్ధరాములు, ఉపాధ్యక్షుడు రెడ్డమైన నరేష్, కోశాధికారి దేవుని రవి,సలహాదారులు రొయ్యల కిషన్,అక్కల మల్లేశం, మత్స్యకార సంఘం డైరెక్టర్లు రెడ్డమైన పోచయ్య, భూమకిషన్,సార్లు బాగయ్య,పుట్టి పెద్ద స్వామి,పుట్టి స్వామి,దేవుని రాజు,భూమ మల్లేశం, పోచమ్మల గణేష్,చింతల నరేష్,దండు శివ,ఉమా మహేష్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్,నవంబర్21 (సూర్యరేఖ)**సీసీ కెమెరాల ఏర్పాటుకు శ్రీనివాస రంగాపురం కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డిలు అన్నారు.తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ శ్రీనివాస రంగాపురం కాలనీలో గురువారం సీసీ కెమెరాల ప్రారంభోత్స వానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో అన్ని కాలనీల ప్రతినిధులు వారి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొని ఇతరులకు ఆదర్శం కావాలన్నారు. మహిళలకు, ప్రజలకు,రక్షణగా, దొంగతనాలను, అరికట్టడానికి సీసీ కెమెరాల పాత్ర కీలకమని తెలిపారు.ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలతో పాటు నేరాలు జరగకుండా నివారించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, కౌన్సిలర్లు రొక్కం అనిత చంద్రశేఖర్ రెడ్డి,మర్రి మాధవి మహేందర్ రెడ్డి,కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి,ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి,మల్ రెడ్డి యాదిరెడ్డి, సామ భీంరెడ్డి,వంగేటి గోపాల్ రెడ్డి,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్**



**యాచారం,నవంబర్21(సూర్యరేఖ)** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించు కొని సోమవారం యాచారం మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ మహాసభ ఆవిర్భవ దినోత్సవ,ప్రపంచ మత్సజెండా ఆవిష్కరించారు.మండల ప్రధాన కార్యదర్శి కానమోని గణేష్,యూత్ అధ్యక్షులు గోదాస్ మహేందర్,అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులకు మత్స్యకార సొసైటీ ల చైర్మన్ కార్యదర్శులకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సామ రాములు,నుకం మహేందర్,మేకం శంకర్,గుండె మౌని గణేష్,పెద్ద మోని నరేష్,యారా జంగయ్య,యాదయ్య,ఆగపల్లి వినోద్,ఎడ్ల నరసింహ చేన్న మౌని శ్రీరాములు,యాదయ్య,కొండల్,నీలం మహేందర్, పాండు, శ్రీరాములు,జంగయ్య,మల్లేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి..

**బిఎస్పి అధ్యక్షులుగా పట్నం రమేష్ కురుమ నియామకం..**



**తుర్కయంజాల్,నవంబర్21(సూర్యరేఖ)** బిఎస్పి పార్టీ బలోపేతానికి తమ వంతు శాయశక్తుల కృషి చేస్తామని బిఎస్పి అధ్యక్షులుగా పట్నం రమేష్ కురుమ అన్నారు.బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగింది.ఈ కార్యక్రమానికి బుధవారం ముఖ్యఅతిథిగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పల్లాటి రాములు హాజరయ్యారు.ఈ సమావేశంలో అధ్యక్షులుగా పట్నం రమేష్ కురుమ ఉపాధ్యక్షులుగా లపంగి రాజును ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కమిటీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ని నియమించారు.పట్నం రమేష్ కురుమ మాట్లాడుతూ...జరిగిన ఎన్నికకు సహకరించిన జిల్లా అసెంబ్లీ మున్సిపాలిటీ నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కమిటీ ఉపాధ్యక్షులు గుండె శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మచ్చ మహేందర్, కోశాధికారి బంగారిగల్ల మహేందర్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ నాయకులు యడవల్లి శ్యామ్,భూతం రమణ,చెక్క రంజిత్ కుమార్,నెమలి సత్య నారాయణ, అమరవరాపు రవికుమార్,వాసుదేవ్,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారంలో 45 మంది రైతులు బోనస్ కు అర్హులు..

**కొల్చారం ఏఈఓ వినీత భవాని**



**కొల్చారం,నవంబర్ 21( సూర్యరేఖ)** మండల కేంద్రమైన కొల్చారంలో 45 మంది రైతులు సన్న వడ్ల బోనస్ కు అర్హులుగా నిర్ధారణ అయినట్లు కొల్చారం ఏఈఓ వినీత భవాని అన్నారు.గురువారం ఏఈఓ మండల కేంద్రమైన కొల్చారంలో మిషన్ తో కొలతలు వేసి సన్న రకం ధాన్యాన్ని నిర్ధారించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆరు మిల్లీమీటర్ల పొడవు,రెండు మిల్లీమీటర్ల వెడల్పు కలిగిన ధాన్యాన్ని గుర్తిస్తామన్నారు. గ్రామంలో 45 మంది రైతుల ధాన్యానికి కొలతలు వేయగా అందరి ధాన్యం సన్న వడ్లుగా నిర్ధారణ అయినట్టు తెలిపారు.వడ్లను తప్పనిసరిగా జల్లెడ పట్టాలని,తేమశాతం 13 14 ఉండేటట్లుగా ఆరబెట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నాగూలూరి మనోహర్, సీఈవో కృష్ణ,కేంద్రం నిర్వాహకులు బిట్ల నర్సింలు, రైతులు నింగొల్ల బాణయ్య,నింగొల్ల శ్రీను,ఎండుగుల షేకులు,ఎందుకు రాజు,గడ్డం రాములు,సంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యాన్ని అన్లోడింగ్ చేసుకోవాలి..

**కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్**




**కొల్చారం,నంబర్ 21(సూర్యరేఖ)** రోడ్లపైన ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని,లేకుంటే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. గురువారం కొల్చారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం రైస్ మిల్ యజమానులతో మాట్లాడి వెంట వెంటనే అన్లోడింగ్ చేయించాలని రైస్ మిల్ యజమానులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కొల్చారం ఎస్సై తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ జీఎఫ్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**సిద్దిపేట,నవంబర్20(సూర్యరేఖ)** సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో బుధవారం జరిగిన ఎస్ జీఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా బాక్సింగ్ అండర్ 14, అండర్ 17 సంవత్సరాల బాలబాలికల క్రీడాకారుల ఎంపికలలో జడ్.పి.హెచ్.ఎస్ కుకునూరుపల్లి నుంచి ఆరుగురు విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు.కుకూనూర్ పల్లి మండల విద్యాధికారి, ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య,వ్యాయామ ఉపాధ్యాయుడు క్యాతం రాజ్ కుమార్ తెలియజేశారు. జూనియర్ బాలురు నాగులపల్లి భాను 8 వ తరగతి 34-36 కేజీల విభాగం,మల్లం నితీష్ 8 వ తరగతి 44-46 కిలోల విభాగంలో,ఎండి ఖాలీద్ 9 వ తరగతి 48-50 కిలోల విభాగం, సీనియర్ బాలురు ఎండి ముస్తకిం 9వ తరగతి 54-56 కిలోల విభాగం,ఎల్లం గారి అరుణ్ 9వ తరగతి 56 -58 కిలోల విభాగం,సీనియర్ బాలికల విభాగంలో నల్ల శివాని 9 వ తరగతి 60-63 కిలోల విభాగాలలో బంగారు పతకం సాధించారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బచ్చలి సత్తయ్య మాట్లాడుతూ..బాక్సింగ్ క్రీడ అత్యంత ప్రాధాన్యం ఉన్నటువంటి క్రీడా అని,ఇందులో సాధన చేసి ఆరుగురు విద్యార్థులు రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇందులో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు హైదరాబాద్ జిల్లాలో జరిగే ఎస్ జీఎఫ్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఉమ్మడి మెదక్ జిల్లా తరపున పాల్గొంటారన్నారు.అదేవిధంగా ఇందులో కూడా చక్కటి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.పథకాలు పొందిన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నవనీత ప్రధానోపాధ్యాయులు,ఎంఈఓ బచ్చలి సత్తయ్య,ఉపాధ్యాయ బృందము ,గ్రామస్తులు,విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.

# మహారాష్ట్ర,ఝార్ఖండ్ లలో కమలం వికసించడం ఖాయం





ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి

**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** మహారాష్ట్ర,జార?ండ్ రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. గురువారం కామారెడ్డి పట్టణానికి చెందిన 91 మంది యువకులు వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో కాషాయ ఖండువా కప్పుకున్నారు. అనంతరం శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీకి రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని మహారాష్ట్ర ఝార?ండ్ ఎన్నికల్లో కమలం వికసించడం ఖాయమని ఆయన జోష్యం చెప్పారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సంవత్సరానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చలేదని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కామారెడ్డిలో అన్ని స్థానాలు బీజేపీ కైవసం చేసుకోవాలని, అందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసే బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని రమణారెడ్డి అన్నారు. ఈ చేరికల కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కామారెడ్డి పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్ కుమార్,మోటూరి శ్రీకాంత్ గుప్తతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పై లారీ డ్రైవర్లకు మత్తు పదార్థాలు విక్రయిస్తున్న దాబాపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల దాడులు.



**రామాయంపేట,నవంబర్21(సూర్యరేఖ)** మెదక్ జిల్లా మాసాయిపేట 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శేరి పంజాబీ ధాబాలో ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ వీణ రెడ్డి,ఎస్సై అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.ఈ మేరకు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం. దాబా హోటల్లో మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారని విశ్వసనీయంగా సమాచారం అందడంతో అధికారులు దాడులు నిర్వహించారు.దాబాలో అక్రమంగా నిల్వ ఉంచిన హేరాయిన్ మత్తు పదార్థంలో వాడే ముడిసరుకు పాపిస్ట్రీ 128 గ్రాములు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. దాబా హోటల్ మేనేజర్ రవీందర్ సింగ్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని అన్నారు.మత్తు పదార్థాలు విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సి ఐ వీనా రాణి వివరించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అజం హుస్సేన్, కానిస్టేబుల్ గోపాల్,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## మాచారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలను తనిఖీ చేసిన కేవీఆర్



**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** కామారెడ్డి నియోజకవర్గం మాచారెడ్డి మండలం మాచారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాలను గురు వారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులను పాఠశాలలో ఉండే మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని తెలిపారు.విద్యార్థులకు ఉపాధ్యా యులు మంచి బోధన అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి ప్రతిరోజు ప్రభుత్వ పాఠశాలలు,ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేస్తుండడంతో కామారెడ్డి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో కామారెడ్డి ఎమ్మెల్యేగా పనిచేసిన గంప గోవర్ధన్ ఏనాడు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేయలేదని ప్రజలు అనుకుంటున్నారన్నారు.

## వైభవంగా దుర్గామాతకు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు..



**రాజేంద్రనగర్,నవంబర్ 21** శ్రీ దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు హైదర్ గూడలో వైభవంగా కొనసాగుతున్నాయి. అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ శ్రీ దుర్గా దేవాలయం పునర్నిర్మాణం పూర్తయింది. మహాబలేశ్వరంలో రూపొందించిన దుర్గామాత విగ్రహానికి వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య ఆలయంలో ప్రాణ ప్రతిష్ట చేశారు.ఆలయ ధర్మకర్త చెట్టిగారి వసంతరావు ఆధ్వర్యంలో గణపతి హోమం, చండీయాగం పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రణవ భక్త సమాజం సభ్యులు మొంద్రా నరసింహ,మల్లారెడ్డి,వివిధ పార్టీల రాజకీయ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి,చెట్టిగారి నరేందర్,నారాగూడెం మల్లారెడ్డి,వనం నరసింహ, రాజ్ కుమార్,జయానంద్ రెడ్డి,మేడం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పాల్గొన్న జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్



**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్బండ వర్గ ప్రజలకు న్యాయం జరుగుతుందని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ అన్నారు.గురువారం హైదరాబాద్ గాంధీ భవన్ లో నిర్వహించిన ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవి ప్రసాద్ పాల్గొన్నారు.టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క హాజరై గత పది సంవత్సరాల నుంచి కష్టపడ్డ మహిళలకు తప్పకుండా జిల్లాల వారీగా రాష్ట్ర కార్పోరేషన్ పదవులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళ శక్తి భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ తెలిపారు.మహిళా శక్తి భవన నిర్మాణానికి కేటాయించే భూమిని గురువారం ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..మహిళాశక్తి భవన నిర్మాణానికి పట్టణ సమీపంలోని జాతీయ రహదారి ప్రక్కన సర్వేనెంబర్ 527లో ఒక ఎకరం భూమిని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు.మహిళా శక్తి భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్టీవో రంగనాథ్ రావ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గాప్రసాద్,డీపీఎం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నియమితులైన ఉపాధ్యాయులకు ఎంప్లాయ్ ఐడి పంపిణీ చేసిన డిటీవో



**కామారెడ్డి,నవంబర్21(సూర్యరేఖ)** నూతనంగా డీఎస్సీ 2024 ద్వారా నియామితులైన ఉపాధ్యాయుల వేతనాలను 10 వ తేదీ నుంచి చెల్లించే విధంగా పీఆర్టీయూ రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు క్లారిఫికేషన్ కోసం డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ వారు రాష్ట్ర ఫైనాన్స్ శాఖను సంప్రదించడమైంది.ఈ విషయంలో సంబంధిత అధికారులు త్వరలో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.కావున అక్టోబర్ నెల వేతనాల సప్లమెంటరీ బిల్లుల సమర్పణ తేదీని 25 నవంబర్ తేదీ వరకు పొడిగించడానికి అలాగే నవంబర్ నెల వేతన బిల్లులను ఈ నెల ఆఖరి వరకు సమర్పించే విధంగా వెసులుబాటను కల్పించి నూతన ఉపాధ్యాయుల వేతనములు పొందే విధంగా సహకరించాలని పీఆర్టీయూ కామారెడ్డి జిల్లా శాఖ కామారెడ్డి జిల్లా డీటీవోకు వినతి పత్రాన్ని అందించారు.ఈ మేరకు డీటీఓ స్పందించి ఒప్పుకున్నట్లు పీఆర్టీయూ నాయకులు తెలిపారు.అదేవిధంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే ముందే పారదర్శకంగా ట్రెజరీ ఐడి నంబర్స్ ను ఇప్పించిన డీటీవోకు,వారి సిబ్బందికి పీఆర్టీయూ కామారెడ్డి సంఘ పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాణిక్యం,గోవర్ధన్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నర్సారెడ్డి,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంతోష్ కుమార్,శ్రీనివాస్,బసంత్ రాజ్, స్వామి పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..





**ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ..**
**కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తాం :**
**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,నవంబర్21**ఀరాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు.సర్కిల్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ వివరించారు.గురువారం సర్కిల్ పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ బస్తీలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్, జలమండలి అధికారుల బృందంతో కలిసి ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ డ్రైనేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తోంది. దీంతో ఈ ప్రాంతం దుర్గంధంగా తయారైంది. స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించి అధికారం పలు సూచనలు చేశారు.బస్తీలో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి వచ్చిన సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని వివరించారు.కాలనీవాసుల సమస్యలను త్వరగా పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నామన్నారు.బస్తీలలో పనులు పూర్తి చేస్తు ప్రజలకు సౌకర్యాలను మెరుగు పరుస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన ఎజెండాగా పనిచేస్తున్నామని,ఈ నియోజక వర్గాన్ని అన్ని నియోజకవర్గాలకి దీటుగా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన ధ్యేయమని,ఎవరికి ఎలాంటి సమస్యలు తలెత్తినా తన దృష్టికి తేవాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ వివరించారు.జనాభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకొని మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టి. ప్రేమ్ గౌడ్,సరికొండ వెంకటేష్,జలమండలి అధికారులు, ఇంజనీరింగ్, సానిటేషన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ నాయక్‌పై కేసు



**వరంగల్ :** తమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, తమ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేతో ప్రాణహాని ఉందంటూ.. ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దాంతో.. మాజీ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. వరంగల్ జిల్లా మానుకోటలోని సుబేదారి పోలీస్ స్టేషన్ లో మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై భూ ఆక్రమణ కేసు నమోద కావడం.. జిల్లాలో సంచలనంగా మారింది.అధికారాన్ని అడ్డంపెట్టుకుని నాయకులు చేసిన దందాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇప్పటికే.. తెలంగాణ వ్యాప్తంగా అనేక నగరాలు, పట్టణాల్లో గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న నాయకుల అక్రమాలు, కబ్జాలు వెలుగు చూస్తున్నాయి. ఆ కోవలోనే మానుకోట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే శంకర నాయక్ పై భూ అక్రమ కేసు నమోదైంది. కష్టపడి సంపాదించుకున్న ఆస్తుల్ని శంకర్ నాయక్ బలవంతంగా లాక్కోవాలని చూస్తున్నాడంటూ ఓ బాధితుడు పోలీసులకు విన్నవించుకోగా, అతనితో తన కుటుంబానికి ప్రాణహాని ఉందని భయపడిపోతున్నాడు.పైడిపల్లిలోని ప్రశాంతి నగర్ కు చెందిన ప్రభుత్వం ఉపాధ్యాయురాలు రుద్రోజు పద్మావతి అనే మహిళకు న్యూ శాయంపేటలోని, దుర్గాదేవీ కాలనీలో 497 గజాల స్థలం ఉంది. ఈ స్థలం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. ఆ స్థలంలోనే కంటైనర్ ను ఏర్పాటు చేసుకుని అందులో కొన్ని సామాన్లు సైతం ఉంచుకున్నారు. ఆ స్థలంపై కన్నేసిన మాజీ ఎమ్మెల్యే.. అక్కడికి తన మనుషుల్ని పంపించి.. స్థలాన్ని కబ్జా చేశాడు. తన స్థలం చుట్టూ ప్రహరీ గోడను కూల్చి మరీ వేరే వాళ్లు ప్రవేశించడంతో.. అదేమని అడిగిన పద్మావతిపై తన అనుచరులతో దాడి చేశాడని.. బాధితురాలు పోలీసుల వద్ద వాపోయింది. తనకు పెళ్లి కాను కగా తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తిని.. ఇలా ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో ఆ కుటుంబం లబోదిబోమంటోంది.ఈ స్థలాన్ని ఎలాగైనా తమనుంచి లాక్కోవాలని చూస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గతేడాది సైతం తన మనుషుల్ని పంపించి.. తమపై దౌర్జన్యం చేయించాడని బాధితురాలు చెబుతోంది. అప్పట్లో సైతం స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైమ్.నంబర్ 789/2023 న కేసు నమోదైందని, అయినా.. ఇప్పుడు మళ్లీ భూమిని ఆక్రమించేం దుకు ప్రయత్నిస్తున్నాడని విలపిస్తున్నారు.శంకర్ నాయక్, అతని అనుచరుల నుంచి తమకు ప్రాణహాని ఉందని భయప´డుతున్న బాధితురాలు పద్మావతి.. ప్రభుత్వం స్పందించి తన భూమిని తనకు ఇప్పించాలని ప్రాధేయపడుతోంది. ఈ మేరకు సుబేదారి పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా? కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ బీఆర్ఎస్ నేతపై అనేక ఆరోపణలున్నాయి. ఓసారి బహిరంగ వేదికపై నుంచి జర్నలిస్టులకు వార్నింగ్ ఇచ్చిన శంకర్ నాయక్.. ఇష్టంవచ్చినట్లు వార్తలు రాస్తే ఊరుకునేది లేదని వ్యాఖ్యానించారు. తన గురించి ఏం రాయాలన్నా తనను అడిగి రాయాలని హుకుం జారీ చేశారు. అలాగే.. మరో సందర్భంలో హరితహారం కార్యక్రమంలో మహిళా కలెక్టర్ పట్ల అనుచితంగా ప్రవర్తించి వార్తల్లో నిలిచారు. వేదికపైనే మహిళా కలెక్టర్ ని ఇబ్బందికరంగా తాకడంతో.. తీవ్ర చర్చనీయాంశమైంది. అప్పట్లో ఈ విషయంలో ఏకంగా కేసీఆర్ సైతం కలగజేసుకోవాల్సి వచ్చింది.

## జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తథ్యం

**హైదరాబాద్ :** ;జార్ఖండ్, మహారాష్ట్ర ఎన్నికల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పిడి తథ్యమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన తీరు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టారు అందుకోసమే తన పదవి కాపాడుకునేందుకు, సోనియా గాంధీకి తనపట్ల నమ్మకం కలిగించుకునేలా ప్రసన్నం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి నానా రకాలుగా ప్రయత్నిస్తున్నారని ఎద్దేవా చేశారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సోనియా దేవత అంటూ.. ఆమె కాళ్లు కడిగి నీళ్లు నెత్తిమీద జల్లుకోవాలంటూ.. రాహులే దేశానికి సర్వస్వమంటూ భజన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అయినా, కాంగ్రెస్ అధిష్టానం రేవంత్ ను నమ్మడం లేదనే విషయంలో అనేక అంశాల ద్వారా స్పష్టమవుతున్నదన్నారు. నిత్యం కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం, కప్పం కట్టడంపైనే రేవంత్ కాలం గడుపుతున్నారంటూ విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన తీరుపై ఎన్.వి.ఎస్.ఎస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.అసలు తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ ముఖ్యమంత్రా.. లేక రేవంత్ రెడ్డా...? అన్న అనుమానం ప్రజల్లో నెలకొందని ఎన్.వి.ఎస్.ఎస్ విమర్శించారు. ఒకరోజు గడిస్తే చాలనే ఆలోచనలో రేవంత్ రెడ్డి..... హమ్మయ్య..! ఈరోజు గడిచిందనే భావనలో ప్రజలు ఉన్నట్లుగా అభివర్ణించారు. రేవంత్ రెడ్డి.. తన పదవిని కాపాడుకోవడానికే ప్రాధాన్యత నిస్తూ పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. అలాగే రాష్ట్రంలో ప్రభుత్వం ఎక్కడ తమ భూములను గుంజుకుం టుందోనని, ఇల్లు కూలగొడుతుందేమోననే భయంలో ప్రజలు ఉన్నారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యమంటే.. కూలగొట్టడం, కొల్లగొట్టడం.. దోచుకోవడం, దాచుకోవడం.. భూములు అమ్మడం, బీర్లు అమ్మడమేనా అంటూ ఎన్.వి.ఎస్.ఎస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల కోసం పాలన చేయకుండా ఇతర రాష్ట్రాల్లో రాజకీయాల కోసం, ఆయా రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అవకాశాలను మెరుగుపర్చుకోవడం కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రయోగశాలగా మార్చుకున్నా రంటూ ఆరోపించారు. ఏడాది కాలం నుంచి మంత్రివర్గ విస్తరణ చేసి, కీలక శాఖలను తనవారికి అప్పజెప్పాలని పదేపదే కేంద్రాన్ని ప్రాధేయపడుతున్నా రేవంత్ కు అనుమతి ఇవ్వడం లేదు.రాష్ట్రాన్ని పాలిస్తున్నది ఎవ్వరనేది తెలంగాణ ప్రజల్లో సంశయం నెలకొంది.వీసీల నియామకం కావాలన్నా.. కార్పొరేషన్ల నియామకం జరగాలన్నా.. పదాధికారుల నియామకం జరగాలన్నా, మంత్రివర్గ విస్తరణ చేయాలన్నా ఫైలు పట్టుకుని ఢిల్లీకి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది.మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాంట్రాక్టు రాహుల్ గాంధీ చెప్పినట్లుగానే రేవంత్ ముందుకెళ్తున్నడు.కులగణన, రైతు రుణమాఫితో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాల విషయంలో అదే తంతు నడుస్తున్నది.అసలు తెలంగాణ రాష్ట్రానికి రాహుల్ ముఖ్యమంత్రా.. లేక రేవంత్ రెడ్డా...? రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలేదు.ఒక్క విద్యార్థికి కూడా ఫీజు రీయింబర్స్ మెంట్ చేసిన దాఖలాల్లేవు.ప్రభుత్వ బకాయిల కారణంగా ఏ ప్రైవేటు ఆసుపత్రిలో కూడా ఆరోగ్య శ్రీ ని సక్రమంగా అమలు చేయడం లేదు. దీనిపై సర్కారు కనీసం సమీక్షించలేదు. ప్రభుత్వం రైతు రుణమాఫీ చెల్లించదని చెప్పి.. రైతులకు బ్యాంకు అధికారులు పాసుపుస్తకాలు తిరిగి ఇచ్చిన దాఖలాలు ఎక్కడైనా కనపడుతోందా..? ఇందిరమ్మ రాజ్యమంటే.. కూలగొట్టడం, కొల్లగొట్టడం.. దోచుకోవడం, దాచుకోవడం. భూములు అమ్మడం, బీర్లు అమ్మడం కోసమేనా..?కాంగ్రెస్ సర్కారు భయానక పాలనలో రాష్ట్రంలో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని బతుకు వెల్లదీస్తున్నరు.కాంగ్రెస్ సర్కారు ఏ రోజు తమ భూములు గుంజుకుంటుందో.. ఇల్లు కూలగొడుతుందేమోననే భయంతో రోజులు గడుపుతున్న పరిస్థితి ఏర్పడింది.రేవంత్ రెడ్డి గత ఎన్నికల సమయంలో దేవుళ్లపై ఒట్టు పెట్టి గట్టెక్కే విధంగా ఓట్లు దండుకుని పబ్బం గడుపుకున్నాడు.ఏడాది కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పథకాలు అమలు కాలే.. రుణమాఫీ అమలు కాలే.. ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు కాలేదు.దేవుడికి ఆగ్రహం వస్తుందేమోనని, తన పీఠం కదులుతుందేమోననే భయంతో రేవంత్ ఒక్కో దేవాలయాన్ని సందర్శిస్తున్నడు.

## నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం..



**రాజేంద్రనగర్,నవంబర్ 21**వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గాంధీనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.దుర్గాప్రసాద్ తెలిపారు.ఈ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన గాంధీనగర్, చౌడమ్మ టెంపుల్,ఎమ్ఐ సాగర్ కట్టకాలనీ, రాజేంద్రనగర్ ప్రధాన రహదారి ప్రభుత్వ కార్యాలయాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు,మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు,నార్మ టైపు -1,2 క్వార్టర్స్ మేనేజ్ ప్రధాన రహదారి ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా అనిల్ వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఎంత రాయానికి సహకరించాలని ఆయన కోరారు.

**హిమాయత్ సాగర్ లో..**

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో కాళీ మందిర్ విద్యుత్తు ఫీడర్ పరిధిలో శు క్రవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇండస్ వ్యాలీ,సంజయ్ గాంధీ నగర్,భవాని కాలనీ,బైరాగి గూడ, శివసాయినగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డికాలనీ, దత్తాత్రేయకాలనీ, వాల్మీకిఆశ్రమం, శివపురి, గంధంగూడ గృహాలు ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, సాయిరాం విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సాయిహర్షకాలనీ,సాయిరాంనగర్, సాయిరాం ఎంక్లేవ్, సౌభాగ్యనగర్,ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి.అమర్ సింగ్ తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఎంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## రక్తసంబంధీకులే రాబందులు

**నల్గొండ :** నల్లగొండ మండలం చిన్నసూరారంకు చెందిన కర్ర శ్రీరాములమ్మ 70 ఏళ్లు పైబడిన నిరక్షరాస్యులైన వృద్ధురాలు. ఆమె భర్త కొన్నేళ్ల క్రితమే చనిపోగా, ఉన్న ఒక్కగానొక్క కొడుకు 2023లో అకాలమరణం చెందాడు. దీంతో గ్రామంలోనే శ్రీరాములమ్మ ఒంటరిగా బతుకుతుంది. ఈమెకు గ్రామ పరిధిలోని నకిరేకల్–నాగార్జున సాగర్ జాతీయ రహదారికి పక్కన 2.37 ఎకరాల భూమి ఉంది. ఇందులో 33 గుంటల భూమిని ఆమె బంధువు తల్లమల్ల హుస్సేన్ భూమిని కొనుగోలు చేసేందుకు గ్రామ పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకున్నాడు. అగ్రిమెంట్ ప్రకారం 16 లక్షల రూపాయలు చెల్లించాడు. అక్టోబరు 17న రిజిస్ట్రేషన్ కోసం శ్రీరాములమ్మను తహసీల్దార్ కార్యాలయా నికి హుస్సేన్ తీసుకువెళ్లాడు. ఆ సమయంలో రూ.21లక్షలు ఇచ్చానని, 33గుంటల విక్రయానికి బదులు తన మొత్తం భూమి 2.33ఎకరాలను రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అక్టోబరు 30న పాస్‌బుక్ వివరాలను సరిచేయించుకునేందుకు గ్రామస్థుల సహకారంతో తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా మొత్తం భూమి హుస్సేన్ పేరున బదిలీ అయిన విషయం తెలిసి కన్నీరు మున్నీరైంది. ఒక్క రోజు తేడాతో మొత్తం భూమిని హుస్సేన్ కుమారులతో పాటు, మరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేశాడు. రిజిస్ట్రేషన్ సమయంలో తనతో డాక్యుమెంట్లతో పాటు మరో రెండు ఖాళీ స్టాంప్ పేపర్లపై తనతో వేలిముద్రలు చేయించుకున్నారని శ్రీరాములమ్మ చెబుతోంది.తన భూమిని కాజేసిన హుస్సేన్ పై శ్రీరాములమ్మ తిప్పర్తి పోలీసులకు చేసిన ఫిర్యాదుతో ఎస్సై సాయి ప్రశాంత్ విచారణ చేపట్టారు. వృద్ధురాలు, హుస్సేన్ మధ్య 33గుంటల భూమి విక్రయానికి సంబంధించి మాత్రమే అగ్రిమెంట్ ఉన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. వృద్ధురాలిని మోసం చేసి భూమిని అక్రమంగా కాజేసినట్లు పోలీసులు నిర్ధారించారు. శ్రీరాములమ్మ ఫిర్యాదు మేరకు హుస్సేన్, అతడి ఇద్దరు కుమారులపై పోలీసులు ఛీటింగ్ కేసు నమోదు చేశారు.

## డిసెంబర్ 14, 15 తేదీల్లో గ్రూప్ 2

**హైదరాబాద్ :** తెలంగాణలో గ్రూప్ 2 అభ్యర్థులకు బిగ్ అలర్ట్. డిసెంబర్ 9 నుంచి హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవచ్చని టీజీపీఎస్సీ గురువారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్‌ను కమిషన్ విడుదల చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షలు జరగనున్నాయి. మొత్తం 4 పేపర్లకు పరీక్షలు నిర్వహించనుండగా.. ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకూ పేపర్ 1, 3 పరీక్షలు.. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకూ పేపర్ 2, 4 పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 783 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయగా.. రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా, ఇప్పటికే మూడుసార్లు వివిధ కారణాలతో పరీక్ష వాయిదా పడింది. మరోవైపు, గ్రూప్ 2 పోస్టుల సంఖ్య పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. అటు, తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2024 (2) దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. దాదాపు 2.40 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఒక్క పేపర్ - 2కే 1.55 లక్షల అప్లికేషన్లు వచ్చినట్లు చెప్పారు.

## కళా యాత్ర వాహనాలను అడ్డుకున్న జనాలు

**మహబూబ్ నగర్ :** మహబూబ్ నగర్ జిల్లా అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రజా పాలన విజయోత్సవాల వాహనాన్ని జనాలు అడ్డుకున్నారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను చేస్తుందంటూ ఆరోపించారు. విజయోత్సవాల గురించి చెప్పేందుకు వస్తున్న కలజాత బృందాలను అడ్డుకుంటామన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల ప్రచారం కోసం కళా యాత్ర పేరుతో ప్రచార వాహనాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం ఏ హామీలు అమలు చేసారని ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు మహిళలు, వృద్ధులు చేసేదేమి లేక అక్కడి నుండి కళా యాత్ర వాహనం తో కళా కారులు వెళ్లిపోయారు...

## డీఈవో భార్య నిరసన

**నల్లగొండ :** నల్లగొండ లోని రాఘవేంద్ర కాలనీలో జిల్లా విద్యాధికారి భార్య అందోళనకు దిగింది. డీఈవో భిక్షపతి తమకు అన్యాయం చేస్తున్నాడంటూ భార్య మాధవి నిరసనకు దిగింది. గతకొంతకాలంగా డిఈఓ, అతని భార్య మధ్య విడాకుల కేసు కోర్టులో నడుస్తోంది.

## కోర్టుల తీర్పులపై అసద్ కౌంటర్

**హైదరాబాద్ :** ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్నటికి మొన్న తిరుమల వ్యవహారంపై తీవ్రంగా వ్యవహరించిన అసదుద్దీన్ తాజాగా ఉత్తరప్రదేశ్ సంభాల్‌లోని చందౌసికి చెందిన షాహీ జామా మసీదు కేసుకు సంబంధించి ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. బాబ్రీ మసీదు తీర్పు భారతదేశంలోని ముస్లిం ప్రార్థనా స్థలాలను లక్ష్యంగా చేసుకునేందుకు కొందరిని ప్రోత్సహిస్తుందని చెప్పుకొచ్చారు.విషయమై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేస్తూ.. 'మసీదును నిర్మించడానికి ఆలయాన్ని కూల్చివేశారంటూ పిటిషన్ వేసిన మూడు గంట్లోనే ప్రాథమిక సర్వేకు సివిల్ జడ్జి ఆదేశించారు. పిటిషన్ వేసిన లాయర్ యూపీ ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఉన్నారు.పిటిషన్ వేసిన రోజు సర్వే నిర్వహించారు.

# యాంటీబయాటిక్స్ వేసుకుంటున్నారా!



అప్పుడెప్పుడో వెంకటేష్, రేవతి హీరో, హీరోయిన్లుగా తెరకెక్కిన ప్రేమ సినిమా గుర్తుందా.. అందులో హీరోయిన్ దగ్గుకు, జలుబు, జ్వరం ఇలా రకరకాల వ్యాధుల పేరు చెప్పి.. టాబ్లెట్స్ ను పిప్పర్ మెంట్స్ లా మింగేస్తూ ఉంటుంది. చివరికి ఆ టాబ్లెట్స్ ప్రభావంతో ఎ మందులు పనిచేయక ప్రాణాలు కోల్పోతుంది. అది సినిమాలో పాత్ర నేటి జనరేషన్ కు సరిగ్గా సరిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో యాంటీబయాటిక్స్ వాడకం గణనీయంగా పెరిగింది. భారతదేశంలో కూడా ఈ మందుల వినియోగం పెరుగుతోంది. దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యల విషయంలో వైద్యులను సంప్రదించకుండానే యాంటీబయాటిక్స్ తీసుకుంటున్నారు. దీంతో ప్రాణాపాయం బారిన పడుతున్నారు. యాంటిబయాటిక్స్ వాడకం పెరిగిపోవడం ఆందోళనకు గురిచేస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా భారతదేశంలో ఈ మందుల వాడకం గణనీయంగా పెరిగింది. మితిమీరిన వినియోగం ఆరోగ్యానికి కూడా చాలా హాని కలిగిస్తుంది. యాంటీబయాటిక్స్ అధికంగా వాడటం వల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియాకు నిరోధకత ఏర్పడుతుంది. దీంతో వ్యాధిపై మందులు ప్రభావం చూపించడం లేదు. దీంతో రోగులకు చికిత్స అందక ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యానికి యాంటీబయాటిక్స్ వాడకం ఎంత ప్రమాదకరం? ఎలా ప్రాణాంతకంగా మారుతున్నాయి? దీని గురించి నిపుణుల చెప్పిన విషయాలు తెలుసుకుందాం.. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అలైడ్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ సంగీతా శర్మ భారతదేశంలో యాంటీబయాటిక్స్ వాడకం విషయంపై మాట్లాడుతూ.. కోవిడ్ సమయంలో, తరువాత యాంటీబయాటిక్స్ వాడకం గణనీయంగా పెరిగిందని చెప్పారు. ముఖ్యంగా సెకండ్ వేవ్ నుంచి యాంటీబయాటిక్స్ ను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. అనేక రకాల యాంటీబయాటిక్స్ ప్రస్తుతం అందుబాటులో ఉన్నందున.. ఎ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే వీటిని కొనుగోలు చేస్తున్నారు. వైద్యుడిని సంప్రదించకుండా వాటిని వినియోగిస్తారు. యాంటీబయాటిక్స్ ఎక్కువగా వాడుతున్నారు. దుర్వినియోగం చేస్తున్నారు. ఇలా ఎక్కువగా యాంటీబయాటిక్స్ తీసుకోవడం వలన కొన్ని రకాల మందులు శరీరంపై ఎలాంటి ప్రభావం చూపించడం లేదు అంతేకాదు మంచి బ్యాక్టీరియా కూడా చనిపోతున్నాయి. దీని వల్ల శరీరంలో చెడు బాక్టీరియా వ్యాపించి మంచి వాటిని అధిగమిస్తోంది. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. యాంటీబయాటిక్స్ ఎలా ప్రమాదకరంగా మారుతున్నాయంటే యాంటీబయాటిక్స్ విపరీతంగా వాడుతున్నారని డాక్టర్ సంగీత చెబుతున్నారు. కొంతమంది వైద్యులను సంప్రదించకుండా వాటిని సొంతంగా కొనుగోలు చేసి మరీ వాడుతున్నారు. యాంటీబయాటిక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో ఉండే బ్యాక్టీరియా ఈ మందులకు వ్యతిరేకంగా బలంగా తయారవుతుంది. ఈ మందులకు వ్యతిరేకంగా ప్రతిఘటన బ్యాక్టీరియాలో అభివృద్ధి చెందుతుంది. అంటే బ్యాక్టీరియాపై యాంటీబయాటిక్ ప్రభావం ఆగిపోతుంది. అటువంటి పరిస్థితిలో ఈ ఔషధం రోగికి ఇచ్చినప్పుడు.. అది ప్రభావితం చేయదు. అటువంటి పరిస్థితిలో చికిత్సకు ఎటువంటి ఉపయోగం ఉండు. దీంతో ఒకొక్కసారి రోగి మరణిస్తాడు. యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మిలియన్ల మరణాలు సంభవిస్తున్నాయి.

# చలికాలంలో తినాల్సిన ఆహారం

చలికాలంలో ఉదయం సూర్యుడి రాక కాస్త ఆలస్యమవుతుంది. పగటి కాలం తగ్గుతుంది. వాతావరణం చల్లగా మారిపోతోంది..చలితీవ్రత అధికంగా ఉంటుంది. ఈ కారణాలతో చలికాలంలో శరీరంలో ఎనర్జీ లెవెల్స్ తక్కువగా ఉన్నట్టు అనిపిస్తుంది..యాక్టివ్?నెస్ బాగా తగ్గుతుంది. ఉదయాన్నే శరీరం బద్ధకంగా అనిపిస్తుంది. అయితే, కాలంతో పాటు వచ్చే ఈ సవాళ్లను పోషకాలు ఉండే ఆహారంతో ఎదుర్కోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. కొన్ని రకాల ఆహారాలు తప్పక తీసుకోవడం వల్ల శరీరం చురుగ్గా మారుతుంది. రోగ నిరోధక శక్తి మెరుగవుతుంది. వింటర్ సీజన్ మొదలైంది. ఇప్పటికే ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతున్నాయి..చలిగాలులు, పొడి వాతావరణం కారణంగా ప్రజలు వ్యాధుల బారిన పడే ప్రమాదముంది..చలికాలంలో జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది..వీటి వల్ల శరీరమంతా నీరసంగా మారుతుంది..అందుకే చలికాలంలో వెచ్చగా ఉండటం కూడా ముఖ్యం.. ఈ సీజన్‌లో వచ్చే వ్యాధుల్ని తట్టుకోవాలంటే శరీరానికి కావాల్సిన శక్తిని అందించాలి. చలికాలంలో వాతావరణ ప్రభావంతో శరీరం అంత చురుగ్గా ఉండదు. బద్ధకంగా అనిపిస్తుంది. అయితే, కొన్ని రకాల ఆహారాలు తినడం వల్ల శీతాకాలంలో యాక్టివ్?నెస్ పెరుగుతుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆకుకూరలు.. ఫీల్?గుడ్ న్యూట్రోట్రాన్స్‌మిటర్ 'సెరోటిన్' ఉత్పత్తిని శరీరంలో ఫోలెట్, విటమిన్ బీ పెంచగలవు. పాలకూర, కేల్ లాంటి ఆకుకూరల్లో ఈ పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల వల్ల శరీరం బద్ధకం అనిపించడం తగ్గుతుంది. వీటిలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. దీంతో రోగ నిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. ఆక్సిడేటివ్ ఒత్తిడి ప్రభావాన్ని ఇవి తగ్గించగలవు. సిట్రస్ పండ్లు.. నారింజ, చీనీ, నిమ్మ లాంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. రోగ నిరోధక శక్తి వ్యవస్థ మెరుగ్గా పని చేసేందుకు విటమిన్ సీ ఎంతగానో తోడ్పడుతుంది. సిట్రస్ పండ్లలో యాంటీబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఎక్కువగా ఉంటాయి. చలికాలంలో సీజనల్ ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని ఇవి రక్షిస్తాయి. జీర్ణాన్ని కూడా మెరుగుపరుస్తాయి..




ఒమేగా-3 యాసిడ్స్ కోసం ఫ్యాటీ చేపలు.. సాల్మన్, మాకెరెల్, సార్డినెస్ లాంటి ఫ్యాటీ చేపల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును చురుగ్గా మారుస్తాయి. మూడ్?ను చురుగ్గా చేస్తాయి. ఆందోళన, డిప్రెసివ్ డిజార్డర్ లక్షణాలను ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ తగ్గిస్తాయి. ఈ చేపలను వారంలో మూడుసార్లు తీసుకుంటే ఇమ్యూనిట్ పవర్ పెరుగుతుంది..పులియబెట్టిన ఫుడ్స్ పెరుగు,యగర్ట్, కెఫిర్, కిమ్చి లాంటి పులియబెట్టిన ఆహారాలు..పేగుల్లో ఆరోగ్యకరమైన మెక్రో బయోమ్?లను మెరుగు పరుస్తాయి..ఈ ప్రోబయోటిక్ ఫుడ్స్ తినడం వల్ల కడుపు మెరుగ్గా ఉండి శరీరం బరువుగా ఫీల్ అవదు. చురుకైన మూడ్ ఉంటుంది. శారీరక ఆరోగ్యాన్ని ఈ ఫర్మెంటెడ్ ఫుడ్స్ మెరుగుపరుస్తాయి..

# పీరియడ్స్ సక్రమంగా రావడం లేదా?

నేటి జీవనవిధానం వల్ల చాలా మంది అమ్మాయిలు పీరియడ్స్ సమస్యలతో బాధపడుతున్నారు. కొందరికి నెలకు రెండు సార్లు పీరియడ్స్ వస్తుంటే.. మరికొందరికేమో రెండు, మూడు నెలలకు ఒకసారి వస్తుంది. ఇలా ఎందుక జరుగుతుందో తెలియక తీవ్ర ఆందోళనకు గురవుతుంటారు.. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో వచ్చిన మార్పుల వల్ల యువతను అనేక రకాల ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. వాటిల్లో క్రమరహిత రుతుక్రమం ఒకటి. చాలా వరకు ఋతు చక్రాలు 28 రోజులు ఉన్నప్పటికీ, 21-35 రోజుల మధ్యలో వస్తుంటుంది. కానీ 35 రోజుల కంటే ఎక్కువ రోజులు పీరియడ్స్ ఆలస్యం అయితే మాత్రం అప్రమత్తంగా ఉండాలి. జీవనశైలి, ఆహారపుటలవాట్లలో వచ్చిన మార్పుల వల్ల యువతను అనేక రకాల ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. వాటిల్లో క్రమరహిత రుతుక్రమం ఒకటి. చాలా వరకు ఋతు చక్రాలు 28 రోజులు ఉన్నప్పటికీ, 21-35 రోజుల మధ్యలో వస్తుంటుంది. కానీ 35 రోజుల కంటే ఎక్కువ రోజులు పీరియడ్స్ ఆలస్యం అయితే మాత్రం అప్రమత్తంగా ఉండాలి. సాధారణంగా పీరియడ్స్ ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణం హార్మోన్ల మార్పులే. పాలీసిస్టిక్ ఓవరీ డిజార్డర్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అనేవి స్త్రీ తన నెలవారీ ఋతు చక్రం సగటు కంటే ఎక్కువ కాలం తప్పిపోవడానికి ప్రధాన కారణం. హార్మోన్ల అసమతుల్యత ఫలితంగా అండాశయాలపై తిత్తులు ఏర్పడినప్పుడు ్రాజుూ, ్రాజుూణ వంటి హార్మోన్ల సమస్యలు వస్తాయి. సాధారణంగా పీరియడ్స్ ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణం హార్మోన్ల మార్పులే. పాలీసిస్టిక్ ఓవరీ డిజార్డర్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ అనేవి స్త్రీ తన నెలవారీ ఋతు చక్రం సగటు కంటే ఎక్కువ కాలం తప్పిపోవడానికి ప్రధాన కారణం. సాధారణ శరీర బరువు కంటే తక్కువగా ఉండటం అండోత్సర్గముతో సహా ముఖ్యమైన శరీర విధులలో మార్పులకు కారణమవుతుంది. అందువల్ల, తక్కువ బరువు



ఉన్న స్త్రీలు తరచుగా రుతుక్రమ సమస్యలతో బాధపడవచ్చు. అలాగే మధుమేహం, ఉదరకుహర వ్యాధులు, కొన్ని రకాల ప్రేగు సమస్యలతో బాధపడుతున్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఋతు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మీకూ పీరియడ్స్ ఆలస్యంగా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది. సాధారణ శరీర బరువు కంటే తక్కువగా ఉండటం అండోత్సర్గముతో సహా ముఖ్యమైన శరీర విధులలో మార్పులకు కారణమవుతుంది. అందువల్ల, తక్కువ బరువు ఉన్న స్త్రీలు తరచుగా రుతుక్రమ సమస్యలతో బాధపడవచ్చు. అలాగే మధుమేహం, ఉదరకుహర వ్యాధులు, కొన్ని రకాల ప్రేగు సమస్యలతో బాధపడుతున్న వారిలో హార్మోన్ల అసమతుల్యత కారణంగా ఋతు సమస్యలు ఎక్కువగా వస్తాయి. మీకూ పీరియడ్స్ ఆలస్యంగా వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించడం మంచిది.



# ఈ లక్షణాలు కనిపిస్తుంటే జాగ్రత్త

డిప్రెషన్, రక్తహీనత, అలసట, బలహీనత ఇవి శరీరంలో విటమిన్ బి12 లోపానికి ప్రధాన సంకేతాలు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ విటమిన్ లోపం ప్రజలలో ఎక్కువగా కనిపిస్తుంది. పట్టణ ప్రాంతాల్లో ఇది పెద్ద సమస్యగా మారింది. విటమిన్ దీ12 ఎందుకు తగ్గుతుంది? ఇది ఏ వ్యాధులకు కారణమవుతుంది? ఈ విటమిన్ లోపాన్ని ఎలా భర్తీ చేసుకోవాలి? దేశంలో పెరుగుతున్న రకరకాల వ్యాధుల మధ్య విటమిన్ దీ12 లోపం కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెద్ద సమస్యగా మారింది. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం దేశంలో 30 శాతం మంది ఈ విటమిన్ లోపంతో బాధపడుతున్నారు. తప్పుడు ఆహారపు అలవాట్లు, చెడు జీవనశైలి, జంక్ ఫుడ్ తినే అలవాటు పెరగడం ఈ విటమిన్ లోపానికి ప్రధాన కారణాలు. విటమిన్ బి 12 లోపం చాలా సాధారణమైంది. ఇప్పుడు వైద్యులు దాదాపు ప్రతి వ్యక్తి కనీసం 6 నెలలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలని సలహా ఇస్తున్నారు. ఎందుకంటే ఈ విటమిన్ లోపం ఉంటే శరీరంలో అనేక రకాల వ్యాధులకు వెల్కమ్ చెప్పినట్లే అంటున్నారు. విటమిన్ దీ12 లోపం వల్ల ఏ వ్యాధులు వస్తాయి? ఈ విటమిన్ లోపాన్ని ఎలా భర్తీ చేయవచ్చు? ఈ విషయం గురించి వివరంగా తెలుసుకుందాం. అమెరికన్ సొసైటీ ఆఫ్ హెమటాలజీ ప్రకారం విటమిన్ దీ12 లోపం శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంది. ఈ విటమిన్ లోపం అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ బి 12 తక్కువగా ఉంటే శరీరంలో ఎర్ర రక్త కణాలు కూడా తగ్గడం ప్రారంభిస్తాయి. కొంతమందికి మెగాలోబ్లాస్టిక్ అనీమియా కూడా ఉంటుంది. ఇందులో పెద్ద ఎర్ర కణాలు ఏర్పడతాయి. ఇవి శరీరానికి మేలు చేయవు. విటమిన్ దీ12 లోపం ప్రధాన లక్షణం రక్తహీనత. రక్తహీనత కారణంగా శరీరంలో రక్తం లోపం ఏర్పడుతుంది.. ఇది ప్రమాదకరం కావచ్చు. డైటీషియన్ డాక్టర్ రక్షిత మెహ్రా శరీరంలో విటమిన్ బి12 లోపానికి చాలా కారణాలు ఉన్నాయని చెప్పారు. సాధారణంగా వెజ్ డైట్ తీసుకునే వారిలో ఈ విటమిన్ లోపం ఉంటుంది. అయితే గతంలో కంటే ఇప్పుడు కొరత ఎక్కువగా కనిపిస్తోంది. తినే ఆహారంలో పాలు, పెరుగు వెన్న, ఆకుపచ్చ కూరగాయలు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారాలు లేకపోవడం దీనికి కారణం. ఇప్పుడు ప్రజలు ఫాస్ట్ ఫుడ్, ప్రాసెస్డ్ ఫుడ్ ను ఎక్కువగా తింటారు. ఈ రకమైన ఆహారం శరీరంలో విటమిన్ దీ12 శోషణ ప్రక్రియను తగ్గిస్తుంది. విటమిన్ దీ12 శరీరం స్వయంగా ఉత్పత్తి చేయబడదు. ఆహారం నుంచి మాత్రమే లభిస్తుంది. కనుక ఈ విటమిన్ లోపం రాకుండా తగిన ఆహారాన్ని తీసుకోవాలి.

# షుగర్ ఉన్నవారు ఖర్జూరం తినవచ్చా?




డయాబెటిస్.. దీన్నే షుగర్, చక్కెర వ్యాధి అని కూడా పిలుస్తారు.. ప్రస్తుత జీవన శైలి కారణంగా డయాబెటిస్ చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మారింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వయసుతో సంబంధం లేకుండా వంశపారంపర్యంగా వచ్చే సమస్యల్లో ఇది కూడా ఒకటి. అదే విధంగా సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా కూడా షుగర్ ఎటాక్ అవుతుంది. ఈ సమస్యను పూర్తిగా నిర్మూలించే చికిత్స లేనప్పటికీ దాన్ని అదుపులో ఉంచే మార్గాలు అనేకం ఉన్నాయి..దానిని సకాలంలో గుర్తించి కంట్రోల్ చేసుకోవాలి. లేకపోతే ఇతర అవయవాలపై ఎఫెక్ట్ చూపిస్తుంది. కాబట్టి షుగర్ ఉన్నవారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇందులో భాగంగా తీపి పదార్థాలు, స్వీట్స్ తినకూడదని అంటారు. అయితే డయాబెటిస్ ఉన్నవారు ఖర్జూరం తినవచ్చా లేదా అనే సందేహం ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది.



# స్పీడుమీదున్న రామ్ పోతినేని

టాలీవుడ్ యాక్టర్ రామ్ పోతినేని కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం రాపో 22 మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్ట్ చేస్తున్నాడు. సినిమా గురించి గ్యాప్ లేకుండా బ్యాక్ టు బ్యాక్ వార్తలను షేర్ చేస్తూ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ఇప్పటికే ప్రీ లుక్‌తోపాటు మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సేను టీంలోకి స్వాగతం పలుకుతూ అప్‌డేట్స్ అందించారని తెలిసిందే. మేకర్స్ తాజాగా ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా లాంచ్ చేశారు. డైరెక్టర్ గోపీచంద్ మలినేని కెమెరా స్విఛాన్ చేయగా.. హనురాఘవపూడి క్లాప్ కొట్టాడు. తొలి సన్నివేశానికి వెంకీ కుడుములు గౌరవ దర్శకత్వం వహించాడు. త్వరలో షూటింగ్ షురూ కాబోతుందని తెలియజేశారు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండటంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇస్మార్ట్ శంకర్ తర్వాత మళ్లీ ఆ రేంజ్ హిట్టు కోసం ఎదురుచూస్తున్న రామ్‌కు మరి ఈ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.



# బచ్చలమల్లి అదృష్టవంతుడే!

ఇప్పటి రోజుల్లో సినిమా తీయడం సులభమే.. కానీ మార్కెట్ చేయడం, అమ్మడం నిర్మాతలకు పెద్ద టాస్క్‌గా మారింది. శాటిలైట్, ఓటీటీ హక్కులు అంత త్వరగా అమ్ముడుపోవడం లేదు. విడుదలకు ముందు సినిమా అమ్మేసి, నిర్మాత సేఫ్‌అయిపోవడం కంటే గొప్ప అదృష్టం, అంతకు మించిన విజయం లేదు. మరీ ముఖ్యంగా మధ్య తరగతి సినిమాలకు ఇది చాలా ముఖ్యం. ఈ విషయంలో.. 'బచ్చలమల్లి'దే అదృష్టం. అల్లరి నరేష్ కథానాయకుడిగా నటించిన చిత్రమిది. డిసెంబర్ 20న విడుదల చేయాలనుకుంటున్నారు. విడుదలకు ముందే ఈ సినిమా సేప్ జోన్‌లోకి వచ్చేసింది. ఓటీటీ, థియేట్రికల్, శాటిలైట్, ఆడియో, ఇలా అన్ని రైట్స్ అమ్మేశారు. దాదాపు రూ.15 కోట్లతో పూర్తయిన సినిమా ఇది. రైట్స్ అన్నీ కలుపుకొంటే రూ.16 కోట్లు వచ్చాయి. అంటే విడుదలకు ముందే నిర్మాత టేబుల్ ప్రాఫిట్ అన్నమాట. 'బచ్చలమల్లి' ఫస్ట్ లుక్ పోస్టర్ బయటకు రాగానే సినిమాపై ఆసక్తి మొదలైంది. నరేష్ కొత్త గెటప్‌లో కనిపించారు. ఆ గెటప్‌లో ఆయన్ని ఎప్పటిదాకా చూడలేదు. ఈ సినిమానే తీసిన హాస్య మూవీస్ సంస్థ నుంచి వరుసగా మంచి సినిమాలే వస్తున్నాయి. నిర్మాత రాజేష్ దండా కూడా కథల్ని ఆచితూచి ఎంచుకొంటున్నారు. నాంది, సామజవరగమన, ఊరి పేరు భైరవకోన, 'ఇట్లు మారేడుమిల్లి నియోజక వర్గం' ఇలా అన్నీ డీసెంట్ సినిమాలే చేశారు. అందుకే.. 'బచ్చలమల్లి' కి మంచి మార్కెట్ వచ్చింది. డిసెంబర్ 20 కూడా మంచి డేటే. ఆ రోజున 'గేమ్ ఛేంజర్' రావాల్సివుంది. అది వాయిదా పడడంతో స్లాట్ ఖాళీగా దొరికింది. దాంతో ప్రమోషన్స్ వేగం పెంచాలని నిర్మాత భావిస్తున్నారు.




# ఇఫీ వేడుకల్లో సందడి చేసిన నాగచైతన్య - శోభిత

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోవాలోని పనాజీ వేదికగా 55వ భారతీయ అంతర్జాతీయ సినిమా పండుగ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకల్లో అగ్ర తారలు సందడి చేస్తున్నారు. టాలీవుడ్ స్టార్ నటుడు అక్కినేని నాగార్జున ఫ్యామిలీ ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముఖ్యంగా కాబోయే జంట నాగచైతన్య శోభిత ఈ సినీ పండుగలో సందడి చేశారు. రెడ్‌కార్పెట్‌పై ఇద్దరూ ఫొటోలకు ఫోజులిస్తూ అందరి దృష్టినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కాగా, ఈ ఏడాది జరుగుతున్న ఇఫీ తెలుగు వారందరికీ ఎంతో ప్రత్యేకం అన్న విషయం తెలిసిందే. 8 రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో భారతీయ సినిమాపై చెరగని ముద్ర వేసిన నలుగురు ప్రముఖుల శత జయంతి వేడుకల సందర్భంగా వారికి నివాళులర్పించనున్నారు. అక్కినేని నాగేశ్వరరావు, రాజ్‌కపూర్, మధుర గాయకుడు మహమ్మద్ రఫీ, బెంగాలీ దర్శకుడు తపన్‌సిన్హాకు నివాళులర్పిస్తూ పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



# మీరు ఊహించని అద్భుతం జరుగుతోంది

## ప్రియదర్శి సారంగపాణి జాతకం టీజర్

టాలీవుడ్ యాక్టర్ ప్రియదర్శి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం సారంగపాణి జాతకం ఇంద్రగంటి మోహన కృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని శివలెంక కృష్ణప్రసాద్ నిర్మిస్తున్నారు. రూపా కొడువయూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తాజాగా మేకర్స్ టీజర్‌ను విడుదల చేశారు. మన జీవితం మొత్తం మన చేతిలోనే రాసి ఉంటుంది నాన్న. ఈ రోజు మధ్యాహ్నం నువ్వు.. నేను సారంగపాణి.. దేవిక కొడుకుని అంటుండగా.. మీరు ఊహించని అద్భుతం జరుగుతోంది.. అంటూ సాగే డైలాగ్స్ సారంగ పాణి జాతకం, జీవితం చుట్టూ తిరిగే ఫన్నీ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతుందని చెప్పకనే చెబుతున్నాయి. మనిషి భవిష్యత్తు అతని చేతి రేఖల్లో ఉంటుందా? లేక అతని చేతల్లో ఉంటుందా? అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చే పరిపూర్ణ హాస్యరస కథాంశంతో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తున్నాడు ఇంద్రగంటి మోహన కృష్ణ.

# సంతోషంగా ఉన్న ఒక్క ఫ్యామిలీనే చూశా



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని నటి ఐశ్వర్య లక్ష్మి పొన్నియన్ సెల్వన్‌లో సముద్రకుమారిగా కనిపించి తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. మట్టి కుస్తీతో కూడా ఎంటర్‌టైన్ చేసింది. ప్రొఫెషనల్‌గా బిజీగా ఉన్న ఈ భామ వ్యక్తిగత జీవితంలో పెళ్లికి సంబంధించిన ఆసక్తికర విషయాన్ని అందరితో షేర్ చేసుకుంది. ఐశ్వర్య లక్ష్మి నటుడు అర్జున్ దాస్‌తో కలిసి ఉన్న ఫొటోలు నెట్టింట హల్ చల్ చేస్తుండగా.. ఈ ఇద్దరు రిలేషన్‌షిప్ ఉన్నారంటూ వార్తలు ఊపందుకున్నాయి. అయితే ఈ భామ రిలేషన్‌షిప్‌పై స్పష్టత ఇస్తూ.. తాము కేవలం స్నేహితులమేనని చెప్పింది. అంతేకాదు పెళ్లి పట్ల వ్యక్తిగత అభిప్రాయాన్ని ఓపెన్‌గా చెప్పేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ విషయమై ఐశ్వర్యలక్ష్మి మాట్లాడుతూ.. నేను పెళ్లి చేసుకోవాలనుకోవడం లేదని చెప్పింది. నేను ఈ విషయాన్ని ఎక్కడైనా ఓపెన్‌గానే చెప్పాను. వివాహ వ్యవస్థపై నాకంత నమ్మకం లేదు. ఇది బాగా ఆలోచించి తీసుకున్న నిర్ణయం. నా చిన్నతనంలో తాళి, తులసి మాలలతో పెళ్లి చేసుకోవాలనుకున్నానంది. నా 34 ఏండ్ల వయస్సులో ఇప్పటికీ సంతోషంగా ఉన్న ఒక కుటుంబాన్ని మాత్రమే చూశాను. వాళ్లది మలయాళీ కుటుంబం కాదు. పెళ్లైన వారిలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఎదుగుదల లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కనిపిస్తోంది. నేను ఎక్కువ జ్ఞానం సంపాదించినప్పుడు.. పెళ్లి నా జీవితంలో అవసరం లేదని అర్థం చేసుకున్నానంటూ చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఐశ్వర్యలక్ష్మి ప్రస్తుతం సాయిదుర్గతేజ్ నటిస్తోన్న %ాణు% 18లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మరోవైపు తమిళంలో మణిరత్నం-కమల్ హాసన్ కాంబోలో వస్తోన్న థగ్‌లైఫ్‌లో కీ రోల్ పోషిస్తోంది. దీంతోపాటు మలయాళంలో హలో మమ్మీ సినిమా చేస్తుండగా.. షూటింగ్ పూర్తి చేసుకుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,